మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు


తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 171 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad

బుధవారం 21 ఆగష్టు 2024




## వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి

### - డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ చైర్మన్‌గా గుత్తా అమిత్



హైదరాబాద్ (ప్రజా మంటలు): బీఆర్ఎస్‌కు గుడ్ బై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఒక్కొక్కరికి ప్రాధాన్యత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పార్టీ కండువా కప్పుకున్న నేతలకు పదవులు ఇవ్వగా.. తాజాగా ఒక యంగ్ లీడర్‌కు, మరో సీనియర్ నేతకు కీలక పదవులు ఇస్తూ రేవంత్ సర్కార్ జీవోలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డిని నియమించారు.





## రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోండి..
# తాడాఖా చూపెడతాం



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- రాజీవ్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు
- సచివాలయం ముందు విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్ (ప్రజా మంటలు): కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి.. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుంటున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. మిగతా 3లో..

# వైద్యుల భద్రతకు టాస్క్‌ఫోర్స్

- ప్రోటోకాల్ ఏర్పాటు
- కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై ఎఫ్‌ఐఆర్‌లో ఆలస్యంపై సుప్రీం ఆగ్రహం
- పని ప్రదేశాల్లో భద్రతపై సీజేఐ ఆందోళన
- మరో అత్యాచారం కోసం ఎదురుచూడొద్దు
- విచారణకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వండి
- ఆందోళనకారులపై బలప్రయోగం సరికాదు
- ఆసుపత్రుల్లో వైద్యుల భద్రతపై ధర్మాసనం కీలక సూచనలు
- మాజీ ప్రిన్సిపాల్‌కు బిగుస్తున్న ఉచ్చు

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన పై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈసందర్భంగా దారుణం చోటుచేసుకున్న ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తీరుపై మండిపడింది. అంత ఘోరం జరిగితే.. ఆత్మహత్య అని ఎలా చెప్పారంటూ ప్రశ్నించింది. కొన్ని మీడియా సంస్థలు బాధితురాలి ఫొటో, పేరును ప్రచురించడంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులు, మెడికల్ కాలేజీ అధికారుల తీరుపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. "ఈ ఘటనలో నేరాన్ని ఉదయాన్నే గుర్తించినట్లు తెలిసింది. కానీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ మాత్రం దీన్ని ఆత్మహత్య కేసుగా సమాచారం అందించే ప్రయత్నం చేశారు. అతడి ప్రవర్తనపై అనుమానాలు ఉన్నప్పుడు.. వెంటనే మరో కాలేజీకి ఎలా నియమించారు? ఇక, ఎఫ్ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మధ్యాహ్నం 1.45 గంటల నుంచి 4 గంటల మధ్య శవ పరీక్ష పూర్తయ్యింది. కానీ, మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన 3 గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సివచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటివరకు ఏం చేస్తున్నారు?. మృతదేహాన్ని చూపించేందుకు తల్లిదండ్రులు గంటల పాటు వేచిచూసేలా ఎందుకు చేశారు? " అని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తు స్టేటస్ రిపోర్ట్‌ను ఆగస్టు 22 కల్లా సమర్పించాలని కోర్టు సీబీఐని ఆదేశించింది.

**మరో అత్యాచారం కోసం ఎదురుచూడొద్దు**

"మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి మిగతా 3లో..

పాలీట్రిక్స్

వస్తాయి, పోతాయి...
గణతంత్ర దినోత్సవాలు,
ఘనంగా జరుపుకునే
మువ్వన్నెల వేడుకలు!

దేశభక్తి పొంగిపొర్లె
దేశమంత వెల్లువలా,
లోపలేమున్నా పైకొక
గొప్ప ఆనవాయితిలా!

- న్యాలకంటి నారాయణ
9346200066

# హైదరాబాద్‌లో భారీ వర్షం

### - నగరంలో రోడ్లన్నీ జలమయం - స్కూళ్లకు సెలవు ప్రకటించిన అధికారులు

### - పార్సీగుట్టలో వరదకు ఓ వ్యక్తి గల్లంతు - అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్న అధికారులు



హైదరాబాద్ (ప్రజా మంటలు): గ్రేటర్ హైదరాబాద్ వరిధిలో వర్షం దంచికొట్టింది. మంగళవారం వేకువజాము నుంచి కుండపోతగా వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్లుగా పలు ప్రాంతాల్లో వర్షం కుమ్మ రించింది. దీంతో హైదరాబాద్ లో మిగతా 4లో..


### రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా
## తెలంగాణ తల్లి విగ్రహం

### - ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
### - అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్ (ప్రజా మంటలు): డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విగ్రహం ఏర్పాటు కోసం సచివాలయం ఆవరణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సూచించిన ముఖ్యమంత్రి, పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సీఎం సూచించారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం సచివాలయం ఆవరణను ఆయన పరిశీలించారు. విగ్రహం ఏర్పాటు కోసం స్థలం, నమూనాపై అధికారులతో చర్చించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే వెల్లడించారు. సోమాజీగూడ కూడలిలో ఉదయం నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల మిగతా 3లో..

## ప్రజా నాడి




## రుణమాఫీలో ఆలస్యం సరికాదు




- ప్రభుత్వం బ్యాంకులకు రూ.18 వేల కోట్లు ఇస్తే రైతులకు చేరింది రూ. 7500 కోట్లు మాత్రమే
- లక్ష్యం మేరకు బ్యాంకర్లు సహకరించాలి
- వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నముక
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి సూచనలు

హైదరాబాద్ (ప్రజా మంటలు): రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు. రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో మిగతా 4లో..

# జీహెచ్‌ఎంసీ పూర్తిస్థాయి కమిషనర్‌గా ఆమ్రపాలి

### - తెలలంగాణలో ఆరుగురు ఐఏఎస్‌ల బదిలీ
### - కొందరికి అదనపు బాధ్యతలు అప్పగింత



హైదరాబాద్ (ప్రజా మంటలు): తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు కొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. హెచ్‌ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని ప్రభుత్వం రిలీవ్ చేసింది. మూసీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.

## భారతీయ జనతా యువ మొర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన పోలోజు సంతోష్



**చిగురుమామిడి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పోలోజు సంతోష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ గారు విడుదల చేసిన రాష్ట్ర కమిటీ లో నియమితులయ్యారు తన నియామకానికి సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గారికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి గారికి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిర్వహిస్తానని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని యువకుల సమస్యలపై పోరాడుతానని పోలోజు సంతోష్ తెలియజేశారు.

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు



**కోరుట్ల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీసరి అశోక్ అధ్యక్షతన మున్సిపల్ కాంట్రాక్టర్స్ అందరూ కలిపి కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం నుండి కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లులు జాప్యం వలన, పనులు పూర్తిచేసి అప్పుల పాలై వడ్డీలు కట్టలేని పరిస్థితి ఉండడం వలన చేయవలసిన పనులు కూడా సమయానికి డబ్బులు రాకపోవడం వలన చేయలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీటన్నిటికీ పరిష్కారం చూపి మా యొక్క బిల్లులు వెంటనే వచ్చేలా ప్రయత్నించాలని కోరుట్ల మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ తరపున కోరారు.

## గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా సునీల్‌కుమార్



**సికింద్రాబాద్ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** గాంధీ దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్‌గా జనరల్ సర్జరీ విభాగ ప్రొఫెసర్ కే. సునీల్‌కుమార్ నియమితులయ్యారు. ఈమేరకు వైద్య ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గాంధీ మెడికల్ కాలేజీలో 1982లో ఎంబీబీఎస్‌లో చేరిన ఆయన ఉస్మానియా మెడికల్ కాలేజీ నుంచి 1993లో ఎంఎస్ పూర్తి చేశారు. నిజామాబాద్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరారు. గాంధీఆస్పత్రి, భువనగిరి, నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వివిధ హెూదాల్లో విధులు నిర్వహించారు.ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నిజామాబాద్ నుంచి గాంధీ ఆస్పత్రికి వచ్చారు. గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ వినయ్‌శేఖర్ (జనరల్ మెడిసిన్) ప్రొఫెసర్ శ్రీహరి (రేడియాలజీ) లు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్ళడంతో వారి స్థానంలో సునీల్ కుమార్‌తోపాటు ప్లాస్టిక్ సర్జరీ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ సుభోద్ కుమార్ లను నియమిస్తు వైద్య ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## మంత్రిని ఆహ్వానించిన త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి



**భీమదేవరపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆహ్వానించారు. మంగళవారం మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులు తో హన్మకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం లోని వల్లభాపురం గ్రామం లో ఆగష్టు 26 వ తేదీ నుండి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు , తదుపరి ఆగస్టు 27 వ తేదీన ఊరేగింపు కార్యక్రమం నకు సంబంధించి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను , రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఆహ్వాన పత్రిక లను, కరపత్రికలను అందజేసి ఆహ్వానించారు.త్రైత సిద్ధాంత భగవద్గీత ను మంత్రి కి ఇవ్వడం జరిగింది. ఆహ్వానం అందినందుకు సంతోషంగా స్పందించారు.. తప్పక వస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- ఎల్కతుర్తి కమిటీ అద్యక్షుడు సభ్యులు సదానిరంజన్ సిద్ధాంతి , శివ నారాయణ సింగ్, వెంకట్, రాకేష్, సుమన్, సాకేత్, కీర్తన్, క్షేత్రజ్ఞ, రాణి, రేవతి, కల్పన, కళ్యాణి, స్రవంతి, ఋషి, దీపు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



**వేలేరు ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన మృతుడి కుటుంబాన్ని పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం 2000 ఆర్థిక సహాయం అందచేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్. కమ్మరిపేట గ్రామానికి చెందిన "మంగ వీరస్వామి" మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయాన్ని పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆద్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం 2000?ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది కుటుంబ సభ్యులను పరామర్శించి విరస్వామి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారివెంట కమ్మరిపేట గ్రామశాఖ అద్యక్షులు జరుపుల రమేష్, %ంఎ% సెల్ మండల అద్యక్షులు జోడుముంతల సంపత్, మాజీ సర్పంచ్ లు రాజమల్లయ్య,అమర్సింగ్ వేలేరు మండల యూత్ కాంంగెస్ పార్టీ కాంటెస్టింగ్ అద్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, తాటికొండ ప్రసాద్, యువజన నాయకులు లింగయ్య, శ్రీను, రంజిత్, చందు, నరేందర్, సుమన్, నవీన్, రాజుకుమార్, విజయ్, శ్రీకాంత్, రమేష్, రాకేష్, రాజశేఖర్, సంపత్, రమేష్ కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఉత్సవ కమిటీ నిర్వాహకులు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో ఈ నెల26 నుంచి 27 వరకు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు ఈ మేరకు మంగళవారము రోజున రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలసి ఆహ్వానం పత్రిక కరపత్రం అందించారు వల్బాపూర్ శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణుని ప్రతిమ నెలకొల్పి 27వ తారీకు మంగళవారం రోజున పురవీధులనుండి పల్లకి సేవలో అంగరంగ వైభవంగా వేడుకలను ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు మండల కేంద్రంతో పాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించుచున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకట్, రాకేష్, సుమన్, సాకేత్, కీర్తన్, క్షేత్రజ్ఞ, రాణి, రేవతి, కల్పన, కళ్యాణి, స్రవంతి, ఋషి, దీపు, వేడుకల కొరకు ఆహ్వానించారు.

## ఈనెల 25న వాల్మీకి ఆవాస నూతన భవన ప్రారంభోత్సవ కరపత్ర ఆవిష్కరణ



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని గీత విద్యాలయం గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్, ఆవాస భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. నూతన భవన ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం వాల్మీకి ఆవాస ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భీమనాత్ని శంకర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా గ్రామీణ, నిరుపేద నిరాశ్రయ బాలల కోసం వాల్మీకి ఆవాస విద్యాలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంతకాలం సొంత భవనం లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా సమాజంలోని అనేకమంది దాతల సహకారంతో నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. నూతన భవనం ప్రారంభోత్సవానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీలు టి. జీవన్ రెడ్డి, ఎల్. రమణ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, తోపాటు సేవా భారతి అఖిలభారత అధ్యక్షులు పన్నాలాల్ బన్సాలి, క్షేత్ర సేవ ప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్,రాష్ట్ర కార్యదర్శి రామ్మూర్తి, శ్రీ వేణుగోపాలచార్య కౌశక, డాక్టర్ శరత్ తోపాటు ఆవాస శ్రేయోభిలాషులు పాల్గొంటారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విద్యార్థులను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, మదన్మోహన్రావు, కమిటీ సభ్యులు అశోకరావు, సంపూర్ణ చారి, టీవీ సూర్యం, శ్రీనివాస్, వెంకటేశ్వర్రావు, హరీష్, నరసింగరావు, కైలాసం, గుండా సురేష్, ఆవాస ప్రముఖ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ మస్కిటో డే అవేర్నెస్ ర్యా




**సికింద్రాబాద్ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** వరల్డ్ మస్కిటో డే సందర్భంగా మంగళవారం బన్సీలాల్ పేట, బౌద్ధనగర్ డివిజన్ లల్లో జీహెచ్ఎమ్సీ ఎంటమాలజీ సిబ్బంది ఆధ్వర్యంలో దోమలపై అవేర్నెస్ ర్యాలీలు నిర్వహించారు. బన్సీలాల్ పేట, బోయిగూడ లో ఎంటమాలజీ సిబ్బంది ర్యాలీ నిర్వహించి, ప్రజలకు దోమల వ్యాప్తి, నివారణలపై అవగాహన కల్పించారు. ఎంటమాలజీ అసిస్టెంట్ బి.శ్రీనివాస రెడ్డి, రాజేందర్ రెడ్డి, సి.రాజు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బౌద్ధనగర్ లో నిర్వహించిన దోమల అవగాహన ర్యాలీలో కార్పొరేటర్ కంది శైలజ, సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంచకూడదన్నారు.

## 2014 నుండి 2023 వరకు 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ రైతు సంఘం ధర్నా



**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** 2014 నుంచి 2023 వరకు ఉన్న రైతులందరికీ పంట రుణాలను మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షత వహించగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రాష్ట్ర కమిటీ సభ్యులు మాకు కనకా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ.... ప్రధానంగా ఆధార్ నెంబరు తప్పులు ఉన్నాయని, బ్యాంక్ అకౌంట్ లో తప్పులు ఉన్నాయని సాంకేతిక సమస్యలు ఉన్నాయని పరిష్కారం చేస్తామని పేరుతో రైతులు ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమ చేయకుండా కాలయాపన చేయడం కోసం ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతలుగా రుణమాఫీ చేసి నాలుగో విడత కూడా చేస్తామని చెప్పి కాలయాపన చేయడం సిగ్గుచేటుని అన్నారు రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారని కాబట్టి మండలానికి ఒక అధికారిని కేటాయించినట్లు ప్రకటించారని వాస్తవానికి క్లస్టర్ల వారిగా గ్రామాల వారిగా ఎంతమందికి రుణమాఫీ సమస్యలు ఉన్నాయి అని గ్రామసభల ద్వారా పరిష్కారం చేసుకునే అవకాశం ఉన్నదని కాబట్టి తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ వీరయ్య జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తోటి దేవదానం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య రైతులు కరే రాములు, కర్రె బీరయ్య వెంకటేష్ రాజకుమార్ అపరాధపురాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**జమ్మికుంట ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ గారి ఆధ్వర్యంలో భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన మార్గదర్శకులు నవభారత నిర్మాత అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు భారతరత్న . స్వర్గీయ శ్రీ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ రమేష్, ఐఎన్ టిసి మాజీ నాయకులు లింగంపల్లి లింగారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, ఎండి సలీం, పాతకాల అనిల్, పంజాల అజయ్ గౌడ్, రమేష్, సుధాకర్, కమలాకర్, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఆవాస భవన ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఆహ్వానం



**జగిత్యాల ఆగస్ట్ 20 ( ప్రజామంటలు):** సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన ప్రారంభోత్సవానికి రావలసిందిగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఆవాస కమిటీ సభ్యులు ఆహ్వానించారు. మంగళవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన జగిత్యాల ఆవాస కమిటీ సభ్యులు ఈనెల 25న నిర్వహించనున్న వాల్మీకి ఆవాస నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోకరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, మహిపాల్ రెడ్డి, సంతోష్ తదితరులు ఉన్నారు.



65 డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన సందెల ప్రభాకర్ భార్య సందెల పద్మ అనారోగ్యంగా మరణించినందున 65 డివిజన్ కార్పొరేటర్ దివ్య రాణి, రాజు నాయక్ మరియు గ్రామపట్టి అధ్యక్షులు మేకల సుధన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలేపాక సంపత్ మరియు టిఆర్ఎస్ నాయకులు నవ యువత యూత్ మెంబర్స్ అందరూ కలిసి వీరి కుటుంబానికి కార్పొరేటర్ లు ఆర్థిక సాయం చేశారు.

## మెట్టుపల్లి పట్టణంలో రైతుల రుణమాఫీ పై పార్టీలకు అతీతంగా రైతుల ధర్నా






భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అన్యాయమైన మన ప్రాంతం గురించి ఆలోచన.. అంటే నా భావజాలంలో మార్పు వచ్చింది

## - సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు




- దూళిపాళ అరుణ, రచయిత్రి
8712342323

**21. సామాజిక తత్వవేత్తగా, రచయితగా, సాహితీ విమర్శకులుగా ప్రసిద్ధి పొందిన మీరు దేన్ని ఎక్కువ ఇష్టపడతారు? ఎందుకు?**

జ :- మొట్టమొదట కథలు అచ్చులో చూసుకోవాలని కథలు రాయడం ప్రారంభించాను. తర్వాత ఎదిగిన క్రమంలో సిద్ధాంతాలను అధ్యయనం చేసి సమాజం, దేశం బాగుపడాలని ఆర్ ఎస్ ఎస్ లో చేరాను. మత ప్రాధాన్యత పెరగడం చూసి, బయటకు వచ్చాను. పేద ప్రజలకు మేలుచేయడం, సామాజిక న్యాయం కోసం విప్లవోద్యమంలోకి వచ్చాను. దాంట్లో తీరుతెన్నులు మారడంతో ఇలా కాదని బయటకు వచ్చాను. బిసి,ఎస్సీ, ఎస్టీలు అధికారంలోకి రావాలనుకున్నాను. దాని కంటే ముందు తెలంగాణ రావాలనుకొని తెలంగాణ రాష్ట్రోద్యమంలో ప్రవేశించాను. అన్యాయమైన మన ప్రాంతం గురించి ఆలోచన. అంటే నా భావజాలంలో మార్పు వచ్చింది కదా! దానికి ఎంత సంఘర్షణ జరిగి ఉండాలి? ఎంత సంఘర్షణ జరిగితే ఒక ఆస్తికుడు నాస్తికునిగా మారతాడు? ఎంత భావజాలంలో మార్పు వస్తే పురుషాధిక్యత నుండి స్త్రీ వాదాన్ని కొత్త కోణంలో అందించా గలుగుతాడు.

ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతాలను, జాతీయోద్యమాన్ని, కాంగ్రెసును, ఆర్థిక శాస్త్రాన్ని, అంబేద్కరిజాన్ని అన్నింటినీ అధ్యయనం చేశాను. 1977 నుండి బౌద్ధ అధ్యయనం మొదలుపెట్టాను. సాంప్రదాయిక, వైదిక సాహిత్యం ఆర్ ఎస్ ఎస్ నుండి మొదలుకొని మొన్నటి విప్లవ సిద్ధాంతాల వరకు చేసిన అధ్యయనంతో తాత్వికత ఏర్పడింది. మా పెదనాన్న మిట్టపల్లి రాజయ్య 50 ఏళ్ళ పాటు అచలతత్వ గురువు. ఆయనకు మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ మూడు రాష్ట్రాల్లో వేలాదిమంది శిష్యులుండేవాళ్ళు. బాల్యంలో ఆ ప్రభావం నామీద పడింది. "బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం ప్రతీత్య సముపాద్య" అనే పుస్తకంలో రెండున్నర వేల ఏళ్లుగా సాగుతూ వస్తున్న సోషలిస్టు భావ పరిణామాన్ని, నిర్మాణాలను, అవగాహనలను వివరించాను. 11 వ శతాబ్ది వరకు బౌద్ధమే సోషలిజాన్ని ఏవిధంగా చూపించిందో రాస్తూ, అంబేద్కర్ భారత రాజ్యాంగంలో సమసమాజాన్ని, లౌకిక తత్వాన్ని, శాంతియుత పరివర్తన, సామాజికన్యాయం గురించి ఏమని చెప్పాడో క్రోడీకరించాను. మార్క్సిజం వెలికి తెచ్చిన అంశాలను వివరించాను. భావజాల పరిణామం లేకుండా మార్పు జరగదు. తాత్వికరంగంలోనే మొదట మార్పు రావాల్సి ఉంటుంది. అందువల్ల ఆ రంగంలో ఎక్కువ కృషి చేశాను. అది చదివిన వారు ఎదిగారు. వారి కథల్లో, నవలల్లో మార్పులు తెచ్చుకున్నారు. నా రచనల్లో తాత్వికత ఎక్కువ. అంతర్లీనంగా అన్నిచోట్లా అది కనిపిస్తుంది. అందుకు కారణం తాత్విక రచనలు చేయడమే. ఏక కాలంలో ఫిలాసఫీతో పాటు ఫిక్షన్ రాయడం అవసరమైంది. జీన్- పాల్ స్రాత్రే కూడా అలాగే రెండురాయాల్సి వచ్చింది. రెంటిలోను మేము విజయమే సాధించామని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

**22. మీ జీవితంలో విభిన్న పార్శ్వాల్లో ఉన్న అంతస్సూత్రం ఏమిటి?**

జ :- అనేక కోణాల్లో నేను కూడా ఈ ప్రశ్నను అనేక సందర్భాల్లో వేసుకున్నాను. ఈ పరిణామాల అంతస్సూత్రం, ఏక సూత్రత ఏమిటి? అని. మిత్రులు, సాహితీ వేత్తలు, నేను చర్చించుకున్నాం. సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పు సాధించడం, అసమానతలు తొలగిపోయి వివక్ష వెలివేతలు నిర్మూలించబడి, సమస్త వర్ణ వర్గ కుల మత భాష వివక్షతలన్నీ తొలగిపోయి మనుషులందరు సమానమే. మానవులంతా ఒక్కటే. అనే మానవీయ దృష్టి ఈ పరిణామాలన్నింటిలోను కొనసాగిన అంతస్సూత్రం. అలా బౌద్ధ, హిందూత్వ, మార్క్సిజం, అంబేద్కరిజం, బహుజన వాదం, స్త్రీ వాదం, మానవతా వాదం వీటి యొక్క సంశ్లేషణయే వీటన్నిటిలో కొనసాగిన పార్శ్వాలు. అభివృద్ధి చెందిన వారికి, అధికారాలు అందిన వారికి, అభివృద్ధి, అధికారం అందని వారికి, అందుకోలేనివారికి, అందుకోవాలనే విషయం కూడా తెలియని వారికి నిరంతరం అసమానతలుంటాయి. వాటిని పరిష్కరించు కుంటూ పోవడమే సోషలిజం. సమసమాజ నిర్మాణం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం అందరికీ సమాన హక్కులు, అవి అందుకోలేని వారికి ప్రత్యేక ప్రాతినిధ్య ఏర్పాట్లు రిజర్వేషన్లు మొదలైనవి.

భారత రాజ్యాంగం ఈ మౌలిక అంశాలకు పెద్ద పీట వేసింది. భారత రాజ్యాంగం ప్రవేశికలోనే ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. బహుళ పార్టీ వ్యవస్థలో శాంతియుతంగా ఈ లక్ష్యాలను సాధించుకోవడమే భారత రాజ్యాంగం ఉద్దేశించబడింది. అందువల్ల రాజ్యాంగ పరిధిలో సాధించుకోవాల్సిన అన్నిటినీ ఎలా సాధించుకోవాలో చెప్పడం, నాయకత్వం వహించడం కర్తవ్యంగా స్వీకరించిన వారే ఈ దేశానికి నిజమైన నాయకులు, గురువులు. ప్రతీ మనిషికి ఒకే విలువ, ఒకే ఓటు అనే తాత్వికతకు సంబంధించిన తత్వశాస్త్రం ఇంకా పుట్టలేదు. 'గతి తర్క తత్వ దర్శన భూమిక', 'బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం', 'బహుజన తత్వం', 'అంబేద్కరిజం-సోషలిజం' మొదలైన తాత్విక రచనలు ఈ ప్రయత్నంలో వెలువడినవే. సామాజిక తాత్విక సాహిత్య రంగాలలో ఏక కాలంలో కృషి చేశాను. అందుకే ఈ మూడు రంగాలు నాకిష్టమైనవే. నా జీవితమంతా వీటి చుట్టూతా పెనవేసుకొని సాగింది.

**23. బిసి కమిషన్ ఛైర్మన్ గా మీరు ప్రజల కోసం ఏ విధమైన పనులు చేపట్టారు?**

జ : బిసి కమిషన్ ఛైర్మన్ గా పని చేయడం జీవితంలో మరచిపోలేని ఒక మహత్తర అధ్యాయం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కలిసి పని చేసిన క్రమంలో నేను కేసీఆర్ ఎదురెదురుగా మూడవ వ్యక్తి లేకుండా వందల, వేల గంటలు కొన్ని సంవత్సరాల పాటు చర్చించుకున్నాము. మేము చర్చించని విషయమంటూ లేదు. "సాహచర్యంలో 6 నెలల్లో వారు వీరవుతారు. వీరు వారవుతారు" అని సామెత ఉండనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నేను అనుకున్నదానికన్నా ఎన్నోరెట్లు ఉత్తమమైన బాధ్యతను అప్పగించారు. 3కోట్ల డెబ్బై లక్షల జనాభాలో రెండు కోట్ల 20 లక్షలు బిసిలే. బిసి కమిషన్ ఛైర్మన్ గా సగం ముఖ్యమంత్రితో సమానం అని కేసీఆర్ ప్రశంసించారు. బాధ్యత అప్పగించారు. బిసి కమిషన్ ఛైర్మన్ గా పదవీ స్వీకారం చేశాక చాలా విషయాలు కొత్తగా అర్థమైనాయి. ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చాలా దగ్గరగా, సన్నిహితంగా చూడడం జరిగింది. ఛైర్మన్ అయిన తరువాత భాష మారింది భావ వ్యక్తీకరణ మారింది. సామాజికోద్యమాల్లో మాట్లాడినప్పుడు నా భాష వేరు. ప్రశ్నించడం, ఎదిరించడం ఉత్తేజపరచడం ఆనాటి పద్ధతి. బిసి కమిషన్ ఛైర్మన్ గా అప్పుడు వేటినైతే ఎదిరించానో దాన్ని పరిష్కరించే బాధ్యత ఏర్పడింది. అందువల్ల భాష కూడా మారుతుంది. కథల్లో, నవలల్లో, విమర్శలో, వ్యాసాలలో ఈ మార్పు గమనించవచ్చు. భారత రాజ్యాంగ విలువ తెలిసింది. 'భారత రాజ్యాంగ ముఖ్యాంశాలు' అనే పుస్తకం కూడా రాశాను. ఇతర రాష్ట్రాల బిసి కమిషన్ నివేదికలను అనువాదం చేసి ముద్రించడం జరిగింది. మండల కమిషన్, ఎమ్ ఎస్ జనార్దనం కమిషన్, అనంతరామన్ కమిషన్, మురళీధరరావు కమిషన్ మొదలైన వాటిని తెలుగు చేసి ప్రచురించడం జరిగింది. 'భారత రాజ్యాంగం ముఖ్యాంశాలు' పుస్తకంలో రాశాను. ఇంకా ఏం చేయాలి ముందు మాటలో రాశాను. వీటన్నింటినీ చూస్తే విప్లవంలో జరుగుతున్న లోపాలు మరిన్ని తెలిశాయి. విప్లవోద్యమాలు చేసేవాళ్లు ప్రతి ఒక్కరు కనీసం భారత రాజ్యాంగం గురించి వేసిన బుక్ చదివితే ఒక చక్కటి అవగాహన కలుగుతుంది. కమిషన్ ఛైర్మన్ గా అవగాహన, పరిణతి పెరిగి పరిభాష మారింది. ఏది రాసినా రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ను అనుసరించి రాయడం జరిగింది. అంతకుముందు ఛైర్మన్‌గా పని చేసిన వాళ్ళను గురించి చదవడం, రాజ్యాంగాన్ని అధ్యయనం చేయడం వల్ల ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. సాధికారికంగా ప్రజల దగ్గరకు వెళ్ళి వారి కష్టనష్టాలను తెలుసుకున్నాను. వాటికి సంబంధించిన నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. అత్యంత పేదరికంలో ఉన్న 17 కులాలను గుర్తించి 14 కులాలను బిసి(ఎ) లో, 3 కులాలను బిసి(బి) లో చేర్పించడం జరిగింది. అన్ని రంగాలలో వారికి అవకాశాలకు అర్హత కల్పించాము. కొంతమంది మతం మార్చుకున్నప్పటికీ కులవృత్తులు మారలేదు. అటువంటి బిసి (ఇ) గ్రూపులో ని 14 కులాల వారికి రిజర్వేషన్ శాతం పెంచాలని ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగింది. దాన్ని మంత్రిమండలి ఆమోదించి కేంద్రానికి పంపింది. తెలంగాణ ఉద్యమ కాలంలో కేసీఆర్ గారు, నేను అనేక చర్చలు చేశాము. దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శవంతంగా ఉండేలాగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణ పథకం గురించి చర్చించాము.

(మిగిలిన ఇంటర్వ్యూ రేపు కొనసాగుతుంది)

# రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం

తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత తమదని, తమ చిత్తశుద్ధిని ఎవరూ శంకించనవసరం లేదని స్పష్టం చేశారు. విచక్షణ కోల్పోయి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం, సామాజిక బహిష్కరణ చేస్తుందని బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.ఇదిలా ఉండగా, ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మార్పు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా తుది రూపంపై చర్చలు జరుగుతున్నాయని, అసెంబ్లీలో నిర్ణయం తీసుకుంటామని గతంలో సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడించేలా, భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా తమ కార్యాచరణ ఉంటుందని వివరించారు.

# రాజీవ్ విగ్రహాన్ని ముట్టుకోండి.. తాడాఖా చూపెడతాం




పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుటాటరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేడ్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తా మని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీఫ్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులతో విసుగుచెందిన ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణాన్ని మూసివేస్తూ ఒక బ్యానర్ పెట్టారని తెలిపారు. ఒకవైపు ఇలా నిజామాబాద్‌లో చిన్న వ్యాపారులను వేధించడంలో బిజీగా ఉంటే.. మరోవైపు వరంగల్‌లోని రద్దీ రహదారిపై నిర్వహించిన కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో ఏసీపీ పాల్గొన్నారని వెల్లడించారు. ఈ వేడుకల్లో క్రాకర్స్ కాల్చడం వల్ల అమాయకులు గాయపడ్డారని మండిపడ్డారు.

# వైద్యుల భద్రతకు టాస్క్‌ఫోర్స్

లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లే. ఈ రోజుల్లో చాలామంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరం. మాపై విశ్వాసం ఉంచండి. క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేందుకు మరో అత్యాచారమో లేదా హత్యనో జరిగేవరకు మనం ఎదురుచూడొద్దు" అని ధర్మాసనం వెల్లడించింది. దీనికోసం 10 మందితో ఓ జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఏర్పాటుచేసింది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. నాగేశ్వర్ రెడ్డి, సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్తి శరిన్, ఎయిమ్స్ దిల్లీ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపింది. వైద్యుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై మూడు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఈ కమిటీని సూచించింది. ఈసందర్భంగా ఘటనను నిరసిస్తూ జరిగిన ఆందోళనలపై బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "శాంతియుత నిరసనకారులపై అధికారం చెలాయించొద్దు. ఇది దేశమంతా ఆందోళన వ్యక్తం చేస్తున్న అంశం. డాక్టర్లు, పౌరసమాజాన్ని అడ్డుకోవడం సరికాదు. క్రైమ్ సీన్‌ను రక్షించాల్సిన, శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే" అని ధర్మాసనం మందలించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను ఆగస్టు 22వ తేదీకి వాయిదా వేసింది.

**ఆసుపత్రుల్లో విజిటర్ల సంఖ్యపై పరిమితి విధించండి..**

**వైద్యుల భద్రతపై సుప్రీం కీలక సూచనలు**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈసందర్భంగా వైద్య సిబ్బంది భద్రత విషయమై ఆసుపత్రులు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిపాదించింది. అలాగే నిరసన వ్యక్తంచేస్తోన్న వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని ఈసందర్భంగా కోరింది. సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రి వద్ద భద్రత కల్పించాలని ఆదేశించింది. ఆసుపత్రుల్లో అత్యవసర సేవలు అందించే గదుల వద్ద అదనపు భద్రతా ఏర్పాట్లు అవసరం కావొచ్చు. ఆసుపత్రుల్లోకి ప్రమాదకర వస్తువులు రాకుండా బ్యాగేజీ స్క్రీనింగ్ చేయాలి. పేషంట్లు కాకుండా..లోపలికి వచ్చే విజిటర్స్ సంఖ్యపై పరిమితి ఉండాలి. రద్దీని నిర్వహించడానికి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి. లింగంతో సంబంధం లేకుండా వైద్యులు, నర్సులకు రెస్ట్ రూమ్‌ల వసతి కల్పించాలి. అక్కడ బయోమెట్రిక్, ఫేషియల్ రికగ్నిషన్ ఏర్పాట్లు ఉండాలి. ఆసుపత్రి ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా వెలుతురు ఉండాలి. అలాగే సీసీ కెమెరాలను అమర్చాలి. రాత్రి పది నుంచి తెల్లవారుజామున ఆరు గంటల మధ్యలో రవాణా సదుపాయం కల్పించాలి. బాధ, సంక్షోభ



పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్క్‌షాపులను నిర్వహించాలి. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి ప్రతి మూడు నెలలకొకసారి ఆడిట్ చేపట్టాలి. ఖూఊఊ ఞఇబి (మహిళా ఉద్యోగులందరికీ సురక్షితమైన పనివాతావరణాన్ని కల్పించడం) వైద్య సంస్థలకు వర్తిస్తుంది కాబట్టి..అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటుచేయాలి వైద్య నిపుణులకు అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నంబర్స్ అందుబాటులో ఉంచాలి. "మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లే. ఈ రోజుల్లో చాలామంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరం" అని విచారణ సందర్భంగా వ్యాఖ్యానించిన సుప్రీంకోర్టు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపింది. వైద్యుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై మూడు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఈ కమిటీని సూచించింది. అలాగే రెండు నెలల్లోగా తుది నివేదిక సమర్పించాలని వెల్లడించింది.

**మాజీ ప్రిన్సిపాల్‌కు బిగుస్తున్న ఉచ్చు**

పశ్చిమబెంగాల్‌లో హత్యాచార ఘటన వేళ.. ఆర్‌జీ కార్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. తాజాగా ఆయనపై కోల్‌కతా పోలీసు అవినీతి కేసు నమోదు చేశారు. ఆసుపత్రిలో ఆర్థిక అవకతవలపై జూన్‌లో ఫిర్యాదు నమోదైనట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. అప్పటినుంచి దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారని పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. ఈ ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను పరిశీలించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక సిట్‌ను ఏర్పాటుచేసి అధిపతిగా ఐజీ ప్రణవ్ కుమార్‌ను నియమించింది. నెలలోగా తొలి నివేదిక సమర్పించాలని కోరింది. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# హైదరాబాద్‌లో భారీ వర్షం

రహదారులన్నీ జల మయమయ్యాయి. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో వాహనాలుకొట్టుకుపోయాయి. పార్సిగుట్ట, సనత్‌నగర్‌లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లో మరో రెండు గంటలపాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ వెల్లడించింది. నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ పరిధిలోని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల డీఈవోలు ఆదేశాలు జారీచేశారు. కాగా, పంజాగుట్టలోని అపార్టుమెంట్ సుఖ్ నివాస్ అపార్టుమెంటు వద్ద పిడుగుపడింది. షెడ్డుపై పిడుగు పడి కారు ధ్వంసమయింది. దీంతోపాటు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు,సిబ్బంది అప్రమత్తమ య్యారు. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. తెల్లవారు జాము నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టడంతో దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పార్సిగుట్టలో వర్షపు నీటిలో గుర్తుతెలియని వ్యక్తి గల్లంతయ్యాడు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, కొంపల్లి, మాదాపూర్, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, సరూర్‌నగర్, ఎల్బీనగర్, నాగోల్, అల్కాపురి, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్ భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి, కుత్బుల్లాపూర్, బాలానగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, బహదూర్ పల్లి, సూరారం, సుచిత్ర, గుండ్ల పోచంపల్లి, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, నాగారం, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ, మూసాపేట, బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్, ముషీరాబాద్, రామ్‌నగర్, పార్సిగుట్ట, బౌద్ధనగర్‌లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో రోడ్లలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. పలుచోట్ల మోకాలిలోతు వరకు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మలక్‌పేట రైల్వే స్టేషన్ వద్ద ఆర్వోబీ నీట మునగడంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మలక్‌పేట రైల్వే స్టేషన్ నుంచి ముసారాంబాగ్, సంతోష్‌నగర్ వరకు, కోఠీ వైపు చాదర్‌ఘాట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఇక ఉస్మానియా మెడికల్ కాలేజీవద్ద రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పార్సిగుట్టలో భారీగా వరద రావడంతో పలు ప్రాంతాలు ప్రమాద అంచుల్లో ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తి వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. కొన్ని కార్లు కొట్టుకుపోయాయి. కాగా, నగరంలో మరో 2 గంటలపాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించింది. భారీ వర్షాలకు జీహెచ్‌ఎంసీ, డిజాస్టర్ సిబ్బంది అప్రమత్త మయ్యారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏదైనా సమస్యకు టోల్‌ఫ్రీ 040-21111111, 9000113667కు సంప్రదించాలని తెలిపారు.



## రుణమాఫీలో ఆలస్యం సరికాదు

ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి చేయండి. 20 24-25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నాను. మొదటి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. రాష్ట్రం యొక్క నగదు నిల్వలనిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకర్లది కీలకపాత్ర అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల ఖాతాల్లో తప్పులు సరిదిద్ది వారికి లబ్ది చేకూరేలా చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం కింద రూ.18వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తుమ్మల చెప్పుకొచ్చారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు మంత్రి సూచించారు. నగదు జమ కాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని మంత్రి చెప్పుకొచ్చారు.గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను మంత్రి తుమ్మల కోరారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకారం అందించాలని బాధ్యత బ్యాంకర్ల ఉందన్నారు. అంకెలు చదువుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి మీటింగులు, బ్యాంకర్ల సదస్సు నిర్వహించడంలో అర్థం లేదని తుమ్మల పేర్కొన్నారు.

# నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !

విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేక సమస్యలను...అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు. మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు.నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నులు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు. ఈ దశలో భారతదేశం స్వాతంత్ర్యోత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి. అప్పుడే పోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్య్రం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పోరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం.

ప్పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్య్రం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్యానికి ముందు అర్ధ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన – అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారులకు అనుకూలంగా లొంగి వుండేటువంటి విధానాల రూపకల్పన పెరుగుతూ వచ్చింది. మోడీ ప్రభుత్వం కూడా గత ఎనిమిదేళ్ళ కాలంలో నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అమలు చేసింది. దీనివల్ల పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారాయి.ప్రజారోగ్య వ్యవస్థ, ప్రభుత్వ విద్యా వ్యవస్థల్లో అభివృద్ధి, విస్తరణకు సంబంధించి వైఫల్యం నెలకొంది. ఇన్నేళ్ల తర్వాత కూడా, ప్రజారోగ్యంపై పెట్టే ఖర్చు జిడిపిలో కేవలం ఒకే ఒక్క శాతంగా వుంది. ప్రపంచంలోనే చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా రూపాయి పతనాన్ని అడ్డుకోలేక పోతున్నాం. ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం సఫలీకృతం కాలేదంటూ రాజ్యాంగం తుది ముసాయి దాను ఆమోదించిన సమయంలోనే 1949లో రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీలో డాక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. బడా కార్పొరేట్ సొమ్ము రాజకీయ వ్యవస్థను కాలుష్యం చేస్తోంది. రాజ్యాంగం లో పొందుపరచబడిన విలువలు అన్నీ కూడా తీవ్ర దిగ్బంధాన్ని ఎదుర్కొంటున్నాయి. మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలునెరవేరడం లేదు. బతకడమే భారంగా మారేలా విధానాలు ఉన్నాయి. మెరుగైన పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు సమైక్యంగా వుండేందుకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం. దేశాన్ని వేగంగా ముందుకు తీసుకుని వెళ్లగలం. కార్పోరేట్లకు దోచిపెట్టే దేశ సంపదను అడ్డుకోవాల్సిందే. అప్పుడే ప్రజలకు ఈ దేశ ఆస్తులపై హక్కు లభిస్తుంది. అందరికీ ఆహారం, కూడు, గుడ్డ, నివాసం వంటి లక్ష్యాలను చేరుకోవాలి. ఉద్యోగం లేదా ఉపాధి అన్నది హక్కుగా రావాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును దుబారా చేయకుండా నిరోధించాలి. పాలకులు తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేస్తున్న పందేరాలకు అడ్డుకట్ట వేయాలి. అభివృద్ధి పనులకే సొమ్మును వినియోగించాలి. అప్పుడే దేశ మనుగడ సాగిస్తుంది.

## రుణమాఫీపై ధర్నాలకు బీఆర్ఎస్ పిలుపు

**– రేపు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు**
**– బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్ (ప్రజా మంటలు): రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే.. మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని.. కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింపజేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని.. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరఫున ప్రభుత్వంపై పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**సిఎం, మంత్రుల మధ్య అవగాహనా లోపం: హరీశ్**

రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.31 వేల కోట్ల రుణమాఫీ పూర్తి చేసినట్టు చెప్పడం హాస్యాస్పదమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాతోక లేకుండా రోజుకో తీరుగా మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులంతా ఆందోళన చేస్తున్నారని చెప్పారు. సీఎం, మంత్రులు ఇష్టానుసారం మాట్లాడి గందరగోళం సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. రుణమాఫీ జరిగితే రైతులు ఎందుకు ఆందోళన చేస్తారని ప్రశ్నించారు. రుణమాఫీపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రేమో రుణమాఫీ పూర్తి చేసినట్లు డబ్బా కొడుతున్నారని.. మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రం రుణమాఫీ పూర్తి కాలేదంటున్నరని అన్నారు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు నోటికొచ్చినట్లు మాట్లాడి మరింత గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ నేతలు రోజుకో తీరున మాట్లాడుతున్నారని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.31వేల కోట్ల రుణమాఫీ జరిగిందని చెప్పారు, సీఎం సమక్షంలోనే భట్టి అసత్యాలు చెప్పారని విమర్శించారు.

## మహారాష్ట్రలో చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడి

**– పెల్లుబీకిన ఆగ్రహావేశాలు – రైలుపట్టాలపై బైఠాయించి ప్రజల ఆందోళన – విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**

ముంబై (ప్రజా మంటలు): అభం శుభం తెలియని మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులపై టాయిలెట్‌లో ఓ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన మహారాష్ట్రను కుదిపేస్తోంది. థానే జిల్లాలోని బద్లాపుర్‌లో ఓ స్కూల్‌లో జరిగిన ఈ అమానవీయ ఘటనను ఖండిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. చిన్నారులపై దుశ్చర్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ దాదాపు ఏడు గంటలుగా బద్లాపుర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై బైఠాయించి రైళ్ల రాకపోకల్ని అడ్డుకొంటున్నారు. రైళ్ల రాకపోకల్ని అడ్డుకోవద్దంటూ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సైతం లెక్క చేయకుండా తమ నిరసనలు కొనసాగిస్తున్నారు. మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ నిరసనకారుల్ని శాంతింపజేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బాధిత బాలికలకు న్యాయం చేయాలని, అరెస్టు చేసిన నిందితుడిని ఉరితీయాల్సిందేనంటూ ఆందోళనకారులు నినదించారు. రైల్వే ట్రాక్‌లను ఖాళీ చేయాలంటూ మంత్రి విజ్ఞప్తి చేసినా.. 'హ్యాంగ్.. హ్యాంగ్' అంటూ నినాదాలతో ఆ పరిసరాలను హోరెత్తించారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు సన్నిహితుడైన మంత్రి గిరీశ్ మహాజన్.. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదుల్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారుల్ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిందని.. నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరు గంటలకు పైగా కొనసాగుతోన్న రైల్ రోకోతో పలు లోకల్ రైళ్లు రద్దవ్వడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిరసనకారుల డిమాండ్లకనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. అయినా ఆందోళనకారులు నిరసనల్ని విరమించలేదు. మరోవైపు, ఈ ఘటనపై డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఇద్దరు చిన్నారులపై లైంగిక వేధింపుల ఘటనను మహిళా ఐపీఎస్ నేతృత్వంలో విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారిణి ఆర్తి సింగ్‌ను దర్యాప్తు అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా విచారించాలని, ఛార్జిషీట్‌ను దాఖలు చేయాలని, విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ముందు ఈ అంశాన్ని ఉంచాలను కుంటు న్నట్లు ఫడణవీస్ తెలిపారు. ఇలాంటి అనాగరిక, అమానవీయ చర్యకు తక్షణమే శిక్ష పడేలా పోలీసులు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనను రాజకీయం చేసేందుకు సుప్రియా సూలే, ఉద్ధవ్ ఠాక్రే వంటివారు చూస్తున్నారని దేవేంద్ర ఫడణవీస్ ఆరోపించారు. ఇలాంటి ఘటనలతో రాజకీయ లబ్ది పొందాలని విపక్షాలు చూడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విపక్షాలకు ఎలాంటి సానుభూతి లేదన్నారు. ఠాక్రే ఒక రాజనీతిజ్ఞుడిలా ప్రవర్తించాలి తప్ప ఇలాంటి సున్నితమైన అంశాలను రాజకీయం చేయరాదని హితవు పలికారు. ఈ నిరసనలు రాజకీయ ప్రేరేపితమని భాజపా ఎమ్మెల్యే కిషన్ కథోర్ ఆరోపించారు. ఆందోళనకారులంతా బద్లాపుర్ నుంచి కాకుండా పొరుగు ప్రాంతాల నుంచి వచ్చినవారేనని వ్యాఖ్యానించారు. ఈ ఘటనను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించిన పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బందిపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు.



జగిత్యాల యారల్ నర్సింగాపూర్ ఎస్సీ కాలనీలో 2 బర్రెలు ఎలక్ట్రికల్ పోల్ షాక్ రావడంతో మద్దెల లక్ష్మం, గడ్డం మాల్కయ్య లకు చెందిన బర్రెలు చనిపోవడం జరిగింది. ఒక్కొక్క బర్రె లక్ష రూపాయలుగా ఉంటాయి. సంబంధిత విద్యుత్తు అధికారులు రైతులకు నష్టపరిహారం ఇప్పించవల్సిందిగా మనవి చేస్తున్నారు.

## దివ్యాంగులు రెన్యువల్ కొరకు సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్

**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** దివ్యాంగులు రెన్యువల్ కొరకు సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. వసంత తెలిపారు. రెన్యువల్ ఆర్థోపెడిక్ 10, మానసిక వికలాంగుల రెన్యువల్ (ఎం.ఐ.) 3, (ఎం.ఆర్.) రెన్యువల్ 4, కొత్తవారు 8 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వికలాంగులు కొత్తవారికి మీ–సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియని, అందుబాటులో ఉన్న మీ–సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందన్నారు. అర్హులైన పైన తెలిపిన ప్రకారంగా వికలాంగులు సమీపంలోని మీ–సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోగలరని కోరారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశము

### ముసాయిదా రెవెన్యూ చట్టం 2024 అభిప్రాయ సేకరణకు ఆహ్వానం

**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** రెవెన్యూ మంత్రి వర్యులు, చీఫ్ సెక్రటరి తెలంగాణ ప్రభుత్వము మరియు భూ పరిపాలన అధికారి (సిసి ఎల్ ఏ ) తెలంగాణ ప్రభుత్వము వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశము నిర్వహించినారు ఇట్టి కాన్ఫరెన్స్ నందు ధరణి సమస్యలు మరియు ముసాయిదా రెవెన్యూ చట్టం -2024 పై రివ్యూ సమావేశం నిర్వహించినారు. తెలంగాణ ప్రభుత్వము కొత్తగా ప్రవేశ పెట్టిన ముసాయిదా రెవెన్యూ చట్టం - 2024 పై అభిప్రాయాలను సేకరించుటకు సమావేశమును ఏర్పాటు చేయుటకు కోరినారు. వారి ఆదేశముల క్రమము జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరములో తేది. 23.08.2024 ఉదయము 10.00 గంటల నుండి 1.00 గంటల వరకు ముసాయిదా రెవెన్యు చట్టం 2024 పై అభిప్రాయా సేకరణ, సలహాలు మరియు సూచనల కొరకు చర్చా కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు. 1. మేధావులు, 2. రైతు సోదరులు, 3. విశ్రాంత ఉద్యోగులు, 4. విశ్రాంత రెవెన్యు ఉద్యోగులు, 5. ప్రజా ప్రతినిధులు, ప్రజలు, 6. పాత్రికేయ సోదరులు, 7. న్యాయవాదులు, 8. ప్రజలు, 9. ఆసక్తి గల వ్యక్తులు, 10. రెవెన్యూ సంఘం ప్రతినిధులు, 11. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ మరియు ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని మీ యొక్క సలహాలు సూచనలు తెలుపుటకు ఈ ప్రకటనలో కోరనైనది.

## భారత్ బంద్ ను జయప్రదం చేయండి ఎస్.సి. వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ



**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** ఎస్.సి. వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 21న జరుప తలపెట్టిన భారత్ బంద్ ను జనగామ జిల్లాలో జయప్రదం చేయాలని పోరాట సమితి విజ్ఞప్తి చేసింది. ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ ఈ బంద్ కు దేశవ్యాప్తంగా ఎస్ సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్న అన్ని ఎస్సీ సంఘాలు పిలుపునిచ్చాయని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జనగామ జిల్లా ముత్యం నాగభూషణం, గద్ద సాయికుమార్, గునిగంటి చంద్రశేఖర్,మద్దెల కార్తీక్,పల్లె హరీష్,మేకల నర్సింగరావు,మేకల శంకర్, నీలం స్వామి, ఏడబట్ల మహేందర్ విజ్ఞప్తి చేశారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు,వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర సర్వీసులను ఈ బంద్ నుండి మినహాయింపు ఇస్తున్నామన్నారు.

## లక్కాకులమ్మ జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఈనెల 28 వ, తేదీ నుంచి మూడు రోజులపాటు వైభవంగా జరిగే లక్కాకులమ్మ జాతర వాల్ పోస్టర్ ను కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. కోరిన కోర్కెలు తీర్చే లక్కాకులమ్మ అమ్మవారిని, భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతర వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు కుక్కముడి ప్రభుదాసు, అధ్యక్షుడు మండల రవీందర్, డైరెక్టర్లు జనగాం సుధాకర్, చల్లూరి రవీందర్, రాంపల్లి రాజవీరాచారి, ఆకుల రంగయ్య, గడల రాజయ్య, బామండ్లపల్లి ప్రభాకర్, మండ శ్రీధర్, నీలిగొండ వీరస్వామి, గుర్రపు కొమురయ్య, రాచర్ల శివ, ఏనుగుల మధు, సట్ల శ్రీనివాస్, మంత్రి కుమారస్వామి, బామండ్లపల్లి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రుటిని సకాలంలో పూర్తి చేయాలి

## రాష్ట రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని , జిల్లాలో అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సిఎస్ శాంతి కుమారి, ఇతరు ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే జిల్లాలో అదనపు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని మంత్రి సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్ ,డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని అన్నారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదురు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతి పాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24 తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ మహిళా సాధికారత కోసం కృషి చేశారు మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** రాజీవ్ గాంధీ మహిళా సాధికారత కోసం కృషి చేశారని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గాంధీ 79వ జయంతి సందర్భంగా ఇందిరా గాంధీ భవన్ లో జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.... దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, టెలికాం, ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. మన దేశంలోని మహిళల బలోపేతానికి ఆయన ఎల్లవేళలా కృషి చేశారని, పంచాయతీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చేర్మెన్ గిరి నాగభూషణం మరియు జి ఆర్ దేశాయి, పీసీసీ నాయకులు బండ శంకర్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ మరియు మహిళా కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి శోభారాణి పిప్పరి అనిత, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**గొల్లపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గాంధీ 79 వ జయంతి వేడుకలు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి కేక్ కట్ స్వీట్ పంపిణీ చేశారు దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ.... దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. మన దేశంలోని బలోపేతానికి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కృషి చేశారని అన్నారు. భారత దేశానికి రాజీవ్ గాంధీ ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి సీనియర్ నాయకులు భీమా సంతోష్ రాపల్లి గంగన్న మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ సరసాని తిరుపతి రెడ్డి మాజీ ఎంపీటీసీ లంబ ధనవ్వ లక్ష్మణ్, మదాసు రవి పట్టణ అధ్యక్షులు నెరెళ్ళ మహేష్ మాజీ ఉప సర్పంచులు కొండ వెంకటేష్ గౌడ్, అవునూరి శ్రీధర్, కస్తూరి హరికరణ్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరగంటి ఓర్సు విజయ్, దాసరి తిరుపతి గౌడ్, ఈర్ణాల రాజేశ్వర, కాసారపు ప్రవీణ్ గౌడ్ రాజి రెడ్డి, జెరిపోతుల కొమురయ్య,చిర్ర దిలీప్, చేవులమద్ది గంగాధర్, కొక్కుల జలెందర్, కందుకూరి శ్రీనివాస్ , బుర్ర భూమయ్య, నల్ల విక్రమ్ రెడ్డి పురంశెట్టి గౌతం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు

## ఇద్దరు పేద అమ్మాయిల పెళ్ళిళ్ళకి చేయూత భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సహాయం



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జిల్లాలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన తండ్రి లేని పేద అమ్మాయి "చెన్నూరి కాశవ్వ" అలాగే పొలాస గ్రామానికి చెందిన పేద అమ్మాయి "వేముల రక్షిత" ల వివాహం నిశ్చయం అయ్యింది. కాని వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండడం మరియు ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తుల ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహంనకు కావలసిన వస్తువులు ఒక బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, ఒక పెళ్లి చీర , మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ ప్లేట్లు , గ్లాసులు, ట్రంక్ బాక్స్, 25కె జి ల బియ్యం లాంటి తదితర వస్తు సామాగ్రిని అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, గూడూరు మురళీధర్ రావు, వూటూరి భాస్కర్, జిల్లా సుధాకర్, ఎర్రోజుల రాజశేఖర్ మరియు మహిళా సభ్యులు చిటుమల్ల జయశ్రీ బట్టు శ్రీలత , సామ రజిత, సామ పద్మ, గాదె ప్రీతి, జిల్లా లక్ష్మి పాల్గొన్నారు. హకరించిన భక్తులందరికీ మరియు వారి కుటుంబ సభ్యులందరికీ అలాగే పెళ్లి చేసుకోబోయే అమ్మాయిలు మరియు వారి కుటుంబానికి భగవానుని అనుగ్రహ ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని మనసారా ఆ సాయినాథుణ్ణి ర్థిస్తున్నామని అన్నారు.

## నేలపోగులలో మాజీ ప్రధాని రాజీవ్ జయంతి



**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతరత్న ,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, నేలపోగుల మాజీ ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఐటీ రంగాన్ని ఎంతో విస్తృతంగా ప్రపంచంలోనే అగ్రభాగాన భారతదేశం ఉన్నది అంటే దానికి కారణం రాజీవ్ గాంధీ అని కొనియాడారు. వారి సేవలు భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు సామాజిక సంస్కరణలు ద్వారానే ఈరోజు భారతదేశ ఆర్థికంగా ఉన్నతమైన స్థితిలో ఉందని అన్నారు.రాజీవ్ ఆశయసాధన కోసం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సుకు దరఖాస్తులు అందించాలి

**జనగామ ఆగస్టు 20 (ప్రజామంటలు):** చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ (3) సంవత్సరముల కాల పరిమితి గల డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు అందించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు అర్హులని, 2024,ఆగస్టు 7 వ తేదీ నుండి 2024, ఆగస్టు 31వ తేదీ వరకు పూర్తి చేసిన దరఖాస్తులు ఈ క్రింది అడ్రస్ కు వ్యక్తిగతముగా గాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, హైదరాబాద్ లోని నాంపల్లి లో చేనేత భవనము, 3వ అంతస్తు లో ఉన్న చేనేత, జౌళి శాఖ, కమిషనర్ వారి కార్యాలయములో లేదా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సహాయ సంచాలకులు, చేనేత జౌళి శాఖ, జనగామ వారి కార్యాలయంలో అందచేయాలన్నారు. దరఖాస్తు పొందుటకు హిమజ కుమార్, ఓ.ఎస్.డి. సెల్ నెంబర్: 9030079242 ను పూర్తి వివరములకై, అంతేగాక

# గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి సీఎం రేవంత్ రెడ్డి కి అప్పగించింది

**రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదు**

**ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా చూస్తాం**

**రుణమాఫీ వర్తించని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం**

**వాటిని త్వరలోనే పరిష్కరించి వారికి రుణమాఫీ వర్తింపజేస్తాం**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన ఒక్క మంచి పని అయినా ఉందా**

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** వెల్గటూర్ మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజున మండల స్థాయి వ్యవసాయ,రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులతో పలు అంశాలపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు.ఈ సంధర్భంగా విప్ మాట్లాడుతూ.... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సిఎం రేవంత్ రెడ్డి కి ఇవ్వడం జరిగిందని,రైతు రుణమాఫీ పైన మాజీ మంత్రులు కేటిఆర్, హరీష్ రావు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు,రైతులకు అసత్యాలను చెప్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,2014 నుండి మీరు రైతులకు ఇచ్చిన ఏ మాటను అయినా నిలబెట్టుకున్నారా అని, దానిపైన శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని,మేము నూతనంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు మూడు విడతల్లో రుణమాఫీ చేయడం జరిగిందని,మన జిల్లాకు సంబంధించి సుమారు 69 వెలకు పైగా రైతులకు,ధర్మపురి నియోజక వర్గంలో 25 వేలకు పైగా రైతులకు రుణాలు మాఫీ చేయడం జరిగిందని, 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు,మాజీ మంత్రి రైతులనుండి మిల్లర్లు బస్తకు 5 కిలోలు తాలు తప్ప పేరుతో కట్టింగ్ చేస్తుంటే కనీసం రైతుల దగ్గరకి కూడా వెళ్ళలేదనీ,ఇట్టి రుణమాఫీకి సంబంధించి కొన్ని పొరపాట్లు,ఇబ్బందులు జరిగి కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు అట్టి రైతులకు సంబంధించి కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని,వాటిని కూడా త్వరలోనే పరిష్కరించి వారికి సాధ్యమైనంత త్వరగా రుణమాఫీ అయ్యేలా చూస్తామని,అది మా బాధ్యత అని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ చేస్తామని,వ్యవసాయ అధికారులు కూడా తగినంత లేకపోవడం వల్ల కొంత ఇబ్బంది కలుగుతుందని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి డిప్యూటేషన్ పైన కొంత మంది అధికారులను ఇక్కడ నియమించేటట్లు ఆదేశాలు జారీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే సిసిసి జనగామ యూట్యూబ్ చానెల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 2 విడుదల




**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు) :** కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ(సిసిసి జనగామ) జనగామ యూట్యూబ్ ఛానల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 2 ఈనెల 21న విడుదలకానున్నంది. ఈ సందర్భంగా మంగళవారం జనగామలో షాట్ ఫిలిం తమ్మినెల్ విడుదల చేశారు. మధ్యతరగతి కుటుంబంలో అమ్మాయి పెళ్లికోసం తల్లిదండ్రులు పడుతున్న వ్యధను కథా వస్తువుగా తీసుకున్నారు. కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఓపి, ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను, నిర్మాతలు జి.కృష్ణ, అయిలా సొమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, యాదగిరి, జి.కృష్ణ, అయిలా సొమనర్సింహచారి, కొట్టె శ్రీలత, లగిశెట్టి ప్రభాకర్, పోషమ్మ,కొట బిక్షపతి,ఎల్లస్వామి తదితరులు నటించారు. ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేసిన ఈ షాట్ ఫిలిం పార్ట్ 1కు విశేషమైన ఆదరణ వచ్చిందని, ఈ పార్ట్ 2 ను కూడా అందరు వీక్షించాలని, లైక్,కామెంట్,షేర్ చేయాలని సబ్స్కుయిబ్ చేసుకోవడం మరచిపోవద్దని కార్యనిర్వాహకులు జి. కృష్ణ కోరారు.

# మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని డ్రైనేజి సమస్యను పరిష్కరించండి

**మళ్ళీ పునరావృతం కాకుండా చేయాలి**



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు వున్న డ్రైనేజి సమస్య వలన వరద నీరు సహకార సంఘ ఎరువుల గోదాము లోకి, రేషన్ బియ్యం షాపు లోకి, స్ట్రాంగ్ రూమ్ లోకి వరద నీరు వచ్చినది. ఈ డ్రైనేజి సమస్య విషయాన్నీ జగిత్యాల మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇలా ప్రతి సారి కురిసే వర్షాలకు వరదలు రావడం వలన గోదాములో నిల్వ వున్న ఎరువుల బస్తాలు, రేషన్ షాపులో వున్న బియ్యం బస్తాలు తడిచిపోవడం ద్వారా సంఘానికి చాలా నష్టం వాటిల్లుతున్నదని, ఇకనైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ఇట్టి డ్రైనేజి సమస్యను పరిష్కరించి దీనిని మళ్ళీ పునరావృతం కాకుండా చేయాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహనపై పాఠశాల విద్యార్థులకు హెల్త్ క్యాంప్

**భీమదేవరపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని వంగర పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రుబీనా విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో మాట్లాడుతూ, పాఠ్యాంశాల్లో ఉన్న పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అనే అంశాలను ప్రతి విద్యార్థి తప్పకుండా పాటించాలని అన్నారు. జ్వరాలు రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తినే ఆహారం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, ఆశాలు శ్యామల, స్వరూప పాల్గొన్నారు.





# తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని చీటకోడూరు రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ లోని నీటి మట్టం (ఇన్ ఫ్లో) పెరుగుదల వివరాలను సంబంధిత నీటిపారుదల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి చీటకొడూరు రిజర్వాయర్ కు సరైన విధంగా నీటి పంపిణీ జరుగుతుందని, రోజుకు ఐదు సెంటీమీటర్ల చొప్పున నీటి మట్టం పెరుగుతోందని, జిల్లా ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల ఈఈ మంగీలాల్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న నిందుతుడిని పట్టుకున్న పోలీసులు.

**368 గ్రాముల గంజాయి స్వాధీనం**



**కోరుట్ల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం పైడిమడుగు శివారులోని ఎల్లమ్మ టెంపుల్ వద్ద గంజాయి నిందితుడు పెనుకొండ గణేష్ (వడ్డెర) ఆదివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో కోరుట్ల ఎస్సై కే. శ్వేత కి ఒక నమ్మదగిన సమాచారం ప్రకారం చాకచక్యంగా పట్టుకున్నారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ.... పెనుకొండ గణేష్ మేడ్చల్ మల్కాజ్ గిరి లో ఉండే ఓ కాలేజీ లో బి.టెక్. నాల్గవ సంవత్సరం చదువుతున్నాడు. గణేష్ కు తల్లి ఇచ్చే డబ్బులు జల్సాలకు సరిపోక, ఇంకా సంపాదించాలని దురాలోచనతో తక్కువ ధరకు నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి, దాని ద్వారా ఎక్కువ ధరకు అమ్ముకుందామని ఆలోచనలతో, గణేష్ గత కొన్ని రోజులుగా తక్కువ ధరకు గంజాయిని కొని దానిని కోరుట్ల పట్టణ, పరిసర గ్రామాలలో యువతకు గంజాయి తాగే అలవాటు ఉన్నవారికి గంజాయిని అమ్ముకుంటూ లాభాలు గడిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం గణేష్ తన వద్ద గల గంజాయిని కోరుట్ల పట్టణ చుట్టుపక్కల గ్రామాలలో యువతకు అమ్ముట కొరకు తన యొక్క మోటార్ సైకిల్ మీద వస్తున్నాడని పక్కా సమాచారంతో ఎస్పీ జగిత్యాల ఆదేశాల మేరకు , మెటుపల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో, కోరుట్ల సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో కోరుట్ల ఎస్సై కే. శ్వేత సిబ్బంది సాగర్, పవన్ కుమార్, శ్రీనివాస్ లు కలిసి పైడిమడుగు గ్రామ శివారులో నిందితుడు గణేష్ తన మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తుండగా పట్టుకొని అరెస్టు చేశారు. అతని వద్దనుండి 368 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల సిఐ సురేష్ బాబు మాట్లాడుతూ యువత ఎవరు కూడా చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని వాటికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఎవరైనా గంజాయిని త్రాగిన, కొన్న, అమ్మిన చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గంజాయి నిందితుడిని పట్టుకున్న కోరుట్ల ఎస్సై కె. శ్వేత, సిబ్బందిని మెటుపల్లి డిఎస్పీ, జిల్లా ఎస్పీ అభినందించారు.

# కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం జన్మదిన వేడుకలు.

**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు.**



**కోరుట్ల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జన్మదిన వేడుకలను స్థానిక ఏసుకొని గుట్ట ప్రాంతంలో గల జువ్వాడి భవన్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజంను శాలువాతో సన్మానించారు. అనంతరం తిరుమల గంగాధర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నజీముద్దీన్, నజ్జు, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ ఓలెపు రాజేష్, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, నేమూరి భూమయ్య, శ్రీరాములు అమరేందర్, తెడ్డు విజయ్, సోగ్రాభి, గడీల అశోక్, సైదుల గంగాధర్, మ్యాదరి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ బొల్లె నరసయ్య, ఉరుమడ్ల వెంకటి, కాశిరెడ్డి వెంకటరెడ్డి, సమీద్, జక్కుల ప్రసాద్, బోలుమల్ల శ్రీనివాస్, నేతి శ్రీనివాస్, మొజిబిత్, శ్రీకాంత్, దండిగ కిషోర్, నరహరి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**సంస్కరణల సృష్టికర్త రాజీవ్ గాంధీ**

**యువతకి స్ఫూర్తి దాయకం**



**కోరుట్ల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున భావి భారత పూర్వ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79 వ జయంతి కార్యక్రమం ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం లు మాట్లాడుతూ.... అతి పిన్న వయసులో భారత ప్రధాని పదవి చెప్పటిన మహనీయులు రాజీవ్ గాంధీ . నేడు వారు లేని లోటు దేశంలో స్పష్టంగా కనిపిస్తోంది. వారు ప్రధానిగా ఉన్నప్పుడు ఆయన చేసిన సేవలు దేశాభివృద్ధి లో ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని,ఉన్నత వ్యక్తిత్వం, ముఖ్యంగా ముందు చూపు గల దార్శనికులు వ్యవసాయ రంగంలో, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన నాయకులు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రంగంలో వారి కృషి అభినందనీయమని వారు అన్నారు. ఆర్థిక సంస్కరణలు చేసిన ఆర్థిక నిపుణులు రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీ తన చివరి శ్వాస వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత ధీరుడు , నిరుపేదలకు అండగా నిలిచిన వీరుడు. భారత దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరమరుడు రాజీవ్ జీ.. మీ ఆశయాలే.. మాకు స్ఫూర్తి అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



**భీమదేవరపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు)** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కుండలి వద్ద మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదరి రవి, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ఊస కోయిల ప్రకాష్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డబ్బా శంకర్, గజ్జల రమేష్, చిదురాల సురేష్, మీసం మహేష్, తకిల్ పాషా, గజ్జల సురేష్, గుడికందుల రాజు, వల్లెపు శ్రీనివాస్, శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలకు పక్కా భవనాల నిర్మాణం పై ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం

## టి.జి.పి.ఏ. రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట ఆగస్ట్ 20 (ప్రజామంటలు) :** ప్రతి సంవత్సరం ఐదు వేల కోట్లతో 120 నూతన గురుకులాలు భవనాలను నిర్మిస్తాం అనే నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క్ , పొన్నం ప్రభాకర్ కు గురుకులాల తల్లిదండ్రుల పక్షాన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ.... సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ లో సుమారు 265 గురుకులాలు మాత్రమే ఉండగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ నిరుపేద విద్యార్థులకు నాన్యమైన విద్య, నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు, మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలు సుమారు 885 ఏర్పాటు చేశారని ఆయా గురుకులాలకు స్థలాలు కేటాయించి పక్క భవనాలకు బడ్జెట్ కూడా కేటాయించి ఆ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం వల్ల ఈ దుస్థితి వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితమే నేటి వరకు అద్దె ఇరుకు భవనాలలో సుమారు 4 లక్షల పై చిలుకు మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ వారందరూ అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేక ఇరుకైన తరగతి గది, అదే పడక గది కావడంతో ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఏకకాలంలో తగిన బడ్జెట్ కేటాయించి 885 పైచిలుకు నూతన గురుకులాలకు పక్క భవనాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# కోరుట్ల పట్టణంలోని పలు దుకాణాలను ఆకస్మిక తనిఖీలు



**కోరుట్ల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మంగళవారం రోజున మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాలలో ఆకస్మిక తనిఖీ చేసి 75 మైక్రాన్ కన్నా తక్కువగా ఉన్న పాలిథిన్ కవర్లను స్వాధీన పరచుకొని 3000 జరిమానా విధించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ.... రోడ్డుపైన చెత్త వేసినచో వెయ్యి రూపాయల జరిమానా ఉంటదని తెలిపినారు. మరియు దుకాణ లైసెన్సులు లేని వారు తీసుకోవాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, వార్డ్ ఆఫీసర్ ప్రసాద్ మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్యాయత్నం ఘటనలో వ్యక్తి రిమాండ్

**భీమదేవరపల్లి ఆగస్టు 20 (ప్రజామంటలు):** మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కోల సుమలత కొడుకు వెంకటేష్ (14) పై అదే గ్రామానికి చెందిన గూళ్ల రాజు మూడు రోజుల క్రితం హత్యాయత్నం చేశాడు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, విచారించి నిందితున్ని మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రులలో డాక్టర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి

## ప్రజలకు ఇబ్బంది కలుగకుండా డాక్టర్లు వైద్య సేవలు అందించాలి


### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** ప్రజలకు ఇబ్బంది కలుగకుండా డాక్టర్లు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మంగళవారం రోజున కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో డాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం జీ జీ యచ్, ఎం యచ్ లో ఎంత మంది డాక్టర్లు ఉన్నారు, డిప్యుటేషన్ పై ఎంత మంది డాక్టర్లు ఉన్నారు, వైద్యం చేసే డాక్టర్ల కు బదులుగా వారు సెలవులో ఉన్నప్పుడు మెడికల్ కాలేజీలో ఉన్న ప్రొఫెసర్ లను ఎలా కేటాయిస్తారంటూ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రిలో డాక్టర్లు లేకుండా నర్సులు ఎలా ట్రీట్ మెంట్ ఇస్తారు అని అడిగారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా సెలవులో వెళ్లిన డాక్టర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వాళ్ళకి షిఫ్ట్ ఉన్నాయా, రోస్టర్ ఉందా , మార్నింగ్ షిఫ్ట్ చేసిన వెళ్లిన డాక్టర్ మళ్ళీ వచ్చేది మీకు ఎలా తెలుస్తుంది అని కలెక్టర్ ప్రశ్నించారు. బయోమెట్రిక్ లో వేలిముద్రలు వేస్తే డాక్టర్లు వస్తున్నారా లేదా అని తెలుస్తుందని,ఆబ్సెంట్ లో ఉన్నారా లేదా అబ్సకాండింగ్ లో ఉన్నారా మొత్తం సమాచారం తెలుస్తుందని పేర్కొన్నారు.వాళ్ళు ఎటువంటి వైద్య సేవలు అందిస్తారని అడిగి తెలుసుకున్నారు. ఎం యచ్ కు సంబంధించి వాట్సాప్ గ్రూప్ ఉందని ఏ రోజు కు సంబంధించి ఆ రోజు డాక్టర్ల షెడ్యూల్ గ్రూప్ లో వస్తుందని దాని ప్రకారం డ్యూటీలో ఉన్నది లేనిది చెక్ చేస్తామని డాక్టర్లు వివరించారు.అదే విధంగా కంటిన్యూ గా ఆబ్సెంట్ వస్తే దాదాపు 6 నెలలుగా సెలవులో ఉంటే వారికి జీతాలు చెల్లిస్తారా అని కలెక్టర్ అడిగారు.లీవ్ అప్లికేషన్ ప్రాసెస్ గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు ఇబ్బంది పడకుండా డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా ఎలా ఆబ్సెంట్ ని కంట్రోల్ చేయాలి అని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వకుండా అందుబాటులో లేని డాక్టర్లను సస్పెండ్ చేయడం పెద్ద విషయం కాదని తెలిపారు.ఒక వారం రోజులు ఆబ్సెంట్ ఉంటే మెమో ఇచ్చి ఆబ్సెంట్ ఉన్న రోజు జీతం కట్ చేయాలని సూచించారు.అనంతరం ఆసుపత్రికి కావలసిన సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.డెలివరీ అయిన బాలింతలను వార్డుకు తీసుకువెళ్లాలంటే ర్యాంపు మాత్రమే ఉందని లిఫ్ట్ లేదని దానివల్ల ఇబ్బందులు పడుతున్నారని వైద్యులు తెలిపారు.అలాగే దగ్గరలో ఒక బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. జీ జీ యచ్ లో ఆక్సిజన్ అవసరం ఉందని, ప్రస్తుతం ఆక్సిజన్ లు రిపేర్ లో ఉన్నాయని, మరియు మాతా శిశు హాస్పిటల్ ఆక్సిజన్ ప్లాంట్ సంక్షన్ అయింది, అది ఇన్స్టాలేషన్ ప్రాసెస్ లో ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యం డి సమీయొద్దీన్, వైద్యాధికారులు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు) :** హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భారీ, అతి భారీ వర్షాలు, ధరణిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రానున్న ఐదు రోజుల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, జిల్లా అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 (లేదా) 24వ తేదీలలో జిల్లా స్థాయిలో మేథావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో కన్సల్టేషన్ వర్క్ షాప్ ను నిర్వహించి, వారి అభిప్రాయాలను సేకరించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించి, సరైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వెన్యూ, ఎల్ఆర్ఎస్ లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగమంతా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పై ఆర్ఐలు, ఎంపీఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ నెల 23వ తేదిన మేధావులు, తహసీల్దార్ లు, ఆర్డీఓలు, సీనియర్ అధికారులతో రెవెన్యూ యాక్ట్ పై కన్సల్టేషన్ వర్క్ షాప్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ధరణి దరఖాస్తుల్లో వివిధ మాడ్యూల్స్ (డేటా కరెక్షన్స్, సక్సెషన్, మ్యుటేషన్, టీఎం 33) లలో పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ వెంకన్న, డీపీఓ స్వరూప, జెడ్పీ సీఈవో సరిత, డీఆర్డీఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం రుణమాఫీ చేసినవాళ్ళం 20 శాతం చేయలేమా

## అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చూస్తాం



**జగిత్యాల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** ధర్మారం మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజున మండల స్థాయి వ్యవసాయ,రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతు రుణమాఫీ విషయం పై అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు.ఈ సంధర్భంగా విప్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ పైన మాజీ మంత్రులు కేటిఆర్,హరీష్ రావు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, 2014 నుండి మీరు రైతులకు ఇచ్చిన ఏ మాటను అయినా నిలబెట్టుకున్నారా అని,రైతులకు మీరు చేసిన ఒక్క మంచి పని అయినా ఉందా అని,మేము నూతనంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని,ధర్మపురి నియోజక వర్గంలోనీ ధర్మారం మండలంలో మొదటి విడతలో సుమారు 4 వేలకు పైగా రైతులకు 23 కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేయడం జరిగిందని, రెండో విడతలో 18 కోట్లు,మూడో విడతలో 18 కోట్లు రూపాయలను విడుదల చేయడం జరిగిందని, 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ నాయకులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతులనుండి మిల్లర్లు బస్తకు 5 కిలోలు తాలు తప్ప పేరుతో కట్టింగ్ చేస్తుంటే కనీసం రైతుల దగ్గరకి కూడా వెళ్లి అడిగింది లేదని, ఇట్టి రుణమాఫీకి సంబంధించి కొన్ని పొరపాట్లు, ఇబ్బందులు జరిగి కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. అట్టి రైతులకు సంబంధించి 45 దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని,వాటిని కూడా త్వరలోనే పరిష్కరించి వారికి సాధ్యమైనంత త్వరగా రుణమాఫీ అయ్యేలా చూస్తామని, 80 శాతం రుణమాఫీ చేసినవాళ్ళం 20 శాతం చేయలేమా అని, రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చూస్తామని, ఒక ప్రజా ప్రతినిధిగా అది మా బాధ్యత అని, ఈ మోసపూరిత మాటలను రైతులు ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం మా ధ్యేయం వర్కింగ్ జరలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి తాడూరి కరుణాకర్



**కోరుట్ల ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణలో చేరెందుకు ఆసక్తి చూపుతున్నారని ఆ సంఘం నాయకులు తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా పట్ల జర్నలిస్టుల్లో కనబడుతున్న ఆదరణ చూసి కుంభకర్ణ నిద్రలో ఉన్న కొన్ని సంఘాల నాయకులు నిద్రలేచి జర్నలిస్టుల చెంతకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల ఐ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో కోరుట్ల ప్రెస్ క్లబ్, మన కోరుట్ల ప్రెస్ క్లబ్ లకు చెందిన సుమారు 40 మంది జర్నలిస్టులు డబ్ల్యూజెఐలో చేరెందుకు నిర్ణయించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ డబ్ల్యూ జే ఐ లో తమ చేరికను ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నాయకుడు కరుణాకర్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలు జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాలు గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు తీసుకురాలేక పోయాయని విమర్శించారు. గ్రామీణ జర్నలిస్టుల వేతన వ్యవస్థ గురించి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు తమ సంపాదకత్వంలో, నేతృత్వంలో ఉన్న పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతన వ్యవస్థను ఎందుకు అమలు చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా సంక్షేమ, ఇతర పథకాల అమలుకు సంబంధించి సమగ్ర విధానం రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో సంఘాల గుత్తాధిపత్య ధోరణికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టులు ఒకే సంఘం గొడుగు నీడలో లేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి భద్రత, ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్లు నివేషణ స్థలాల విషయంలో, కలిసి వచ్చే అన్ని సంఘాలతో కలిసి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అక్రిడెషన్ల విషయంలో ఇటీవల రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం గౌరవించాలని, జర్నలిస్టుల అక్రిడేషన్ల విషయంలో మీడియా అకాడమీ పెత్తనానికి స్వస్తిపలకాలని, చిన్న, మధ్య తరహా పత్రికలకు న్యాయం జరిగేలా సమాచార మంత్రిత్వ శాఖ నేరుగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపెల్లి రమణ, కొండాపురం నటరాజ్, విజయ్ పాటిల్, కత్తి రాజ్ శంకర్, వనతడుపుల నాగరాజ్, గంగాధర్, గుడిసె కొటేస్, కోడూరి,ప్రేమ్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# రుణమాఫీ రానీ వారు ఆందోళన చెంద వద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ వస్తుంది

**- బిఆర్ఎస్, బీజేపీ ప్రజలను మోసం చేయడంలో రెండు ఒక్కటే.**

**- బీజేపీ,బిఆర్ఎస్ పది సంవత్సరాల్లో రైతులకు ఏమైనా చేసిందా?**

## మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం మంత్రి పోన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వందేనని రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని రైతులు బిఆర్ఎస్,బీజేపీ చట్రంలో పోవద్దని సూచించారు. ఇప్పటి వరకు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పూర్తి అయిందని, ఎవరికైనా రుణమాఫీ కాకపోతే రైతాంగం ఆందోళన చెంద వద్దని మండల కార్యాలయాల్లో వ్యవసాయ అధికారులను కలసి అప్లికేషన్ ఇవ్వాలని సూచించారు. వారు పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు అయ్యేలా చూస్తారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ 2018 డిసెంబర్ 12 కంటే ముందు,2023 డిసెంబర్ 9 తరువాత లోన్ తీసుకున్న వారిని రుణమాఫీ వర్తించదని పేర్కొన్నారు. బిఅర్ఎస్ 10 ఏళ్లలో లక్ష రూపాయల రుణమాఫీ ఎన్ని విడతల చేశారు.? ఎంత మందికి ఇచ్చారు అని ప్రశ్నించారు. బిఅర్ఎస్ హయంలో లక్ష రూపాయలు రైతు రుణమాఫీ విడతల వారిగా చేయడానికి 5 సంవత్సరాలు పట్టింది. మాటమీద నిలబడే ప్రభుత్వం మాది ఒకేసారి రుణమాఫీ చేసి మాటన నిలబెట్టుకున్నం. అది తెలంగాణ రైతాంగం మ్నొత్తానికి ఒకే దశలో రైతు రుణమాఫీ పూర్తి చేశామని తెలిపారు. పూజ కార్యక్రమంలో అలయ ఈవో పి. కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు కే. రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు,అర్చకులు శ్రీకాంత్, రమేష్, వినయ్ శర్మ, సందీప్, చంద్ర శివకుమార్, శ్రావణ్, గురు ప్రసాద్, నక్షత్ర దీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## అఘోర పాశుపత రుద్ర హెూమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్
## లోక కళ్యాణార్థం వీరభద్రునికి మహా మంగళహారతి, లక్ష బిల్వార్చన



**భీమదేవరపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు) :** ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రావణ మాస మంగళవారం రోజును పురస్కరించుకొని శ్రీ వీరభద్ర నక్షత్ర దీక్షల సందర్భంగా, అఘోర రుద్ర హెూమాన్ని ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ హెూమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గణపతి పూజతో ప్రారంభించి, వర్ధిని శివ కుంభంలో ఆవాహన చేసి ఆవరణ దేవతార్చన, కుంభ సంస్కారం, లక్ష్మీ గణపతి హెూమం, మూల మంత్రాలు, ఆవరణ హెూమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అఘోర పాశుపత రుద్ర హెూమం, పంచ సూక్త హెూమాలు నిర్వహించి, మహా పూర్ణాహుతి, అగ్ని ఉద్వాసన నిర్వహించారు. స్వామివారికి కుంబాభిషేకం, బిల్వపత్రంలచే లక్ష బిల్వార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. అఘోర పాశు పత రుద్ర హెూమం నిర్వహించడం వలన లోక కళ్యాణం జరిగి సకాల వర్షములతో సస్యరక్షణ జరుగునని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, వినయ్ శర్మ, సందీప్ కుమార్, వీరభద్రయ్య, శరత్ చంద్ర శివకుమార్, శ్రావణ్, గురు ప్రసాద్, సిబ్బంది రవీందర్, నారాయణరావు, రాజేందర్, బిక్షపతి, రాజు, నక్షత్ర దీక్షా స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన వెంగలాయిపేట వాసి గూడూరు కైలాసం



**గొల్లపల్లి ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** పాఠశాల విద్యాభ్యాసం శిశు మందిర్ నుండి సంఘ కార్యక్రమాల నుండి ఎంతో ఆసక్తి ఉంటు పాఠశాల సమయంలో ఎన్నో శిభిరాలలో పాల్గొన్నాను. కుటుంబం పరిస్థితులు పేదరికం వల్ల ప్రభుత్వ పాఠశాలలో చేరి ఎస్.ఎస్.సి. 2003 లో పూర్తి చేసాను. కలశాలలో చదువు కునే సమయంలో అఖిల భారతీయ విద్య పరిషత్ లో సభ్యునిగా చేరి అటు పార్టీ విషయాల్లో కీలకంగా పాల్గొంటు సంఘ కార్యక్రమంలో ప్రధమ వర్ష శిక్షణ పూర్తి చేసుకున్నాను.డిగ్రీలో మలి తెలంగాణ ఉద్యమ సమయంలో ఎబివిపి కీలక సభ్యునిగా ఉంటూ అటు తెలంగాణ ఉద్యమంలో నా గొంతుక కలిపి ఎన్నో పాటలతో మాటలతో తెలంగాణ ఉద్యమం లో నా వంతు బాధ్యత వహించాను. ఎన్నో సార్లు జైలు గోడలు ఉద్యమం కోసం ముద్దాడినను.2013 లో స్థానిక సంస్థల్లో పోటీ చేసిను. కొన్ని కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా కొంత కాలం జూనియర్ కాలేజీ లెక్చరర్ గా పని చేసారు.తర్వాత 2016లో పై చదువుల కోసం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో మాస్టర్స్ చేస్తున్న సమయంలో ఏబీవీపీ లో కీలక సభ్యునిగా ఉంటూ యూనివర్సిటీ ఎన్నికల్లో పది సం" తర్వాత ఏబీవీపీ గెలుపు లో ఏబీవీపీ యూనివర్సిటీ జనరల్ సెక్రెటరీ గా భాగంగా ఉంటూ యూనివర్సిటీలో చదువుతున్న సమయంలోనే దేశ ఐక్యత, కాశ్మీర్ సమస్య, ఆర్టికల్ 370 విషయంలో అవగాహన కల్పిస్తున్న సమయంలో కొంత మంది మా పైన యూనివర్సిటీ లో దాడి చేశారు. ఈ యూనివర్సిటీ దాడిలో నా కాలు విరిగినది 8నెలలు పూర్తిగా బెడ్ రెస్ట్ ఉన్నాను. పార్టీ కోసం నా ప్రాణం, దేశం కోసం నా దేహాన్ని ఐన ఇవ్వగలిగిన పార్టీ కార్యకర్తను. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసే నిరంతర శ్రామికుణ్ణి. ప్రస్తుతం 2018 నుండి ఉస్మానియా యూనివర్సిటీ లో %రాష్ట్ర ఐ% చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి కార్యక్రమాల్లో కీలకమైన పాత్ర పోసిస్తున్నాను.ప్రతిక్షణం సంఘ కార్యక్రమాలలో ముందు ఉంటూ పార్టీ కి అటు గ్రామంలో ఇటు యూనివర్సిటీ వరకు అలాగే నియోజకవర్గ పరిధిలో పార్టీని ఎంతో బలాన్ని సమకూర్చే పనిలో ఉన్నాను.సంఘం, విద్యార్థి విభాగం ఎటువంటి సమయంలో ఏ బాధ్యతలో ఉన్న క్రమశిక్షణతో అన్నింటిలో ముందు ఉంటున్నాను.ఈరోజు అర్థశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ ఐ. డైసీ పర్యవేక్షణలో "తెలంగాణలో నీటిపారుదల వ్యవసాయ రంగ అభివృద్ధి" అనే అంశం మీద ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ వైవా పూర్తి చేసుకోవడం ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ పురుషోత్తం, డాక్టర్ లక్ష్మి పరిశోధక విద్యార్థులు మిత్రులు పాల్గొన్నారు. డిగ్రీ వరకు తెలంగాణ ఉద్యమంలో జగిత్యాల జిల్లాలో కీలకంగా పనిచేసి రీసెర్చ్ మీద మక్కువతో విద్యార్థి ఉద్యమాల పట్ల ఆకర్షితులై 2015 సంవత్సరంలో హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో కేంద్ర విశ్వవిద్యాలయంలో పనిచేయడం ఆ క్రమంలో కాశ్మీర్ పంజాబ్ ఏర్పాటు వాదుల మద్దతుగా యూనివర్సిటీలో ఉగ్రవాది సానుభూతిపరులు చేస్తున్న దానిని అడ్డుకునే క్రమంలో కాశ్మీర్ ఏర్పాటు వాదుల చేతిలో కాలు విరిగినప్పటికీ వెను తిరిగి చూడకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్డి అడ్మిషన్ ఆ తర్వాత ఉద్యమాలు మరియు రీసెర్చ్ చూసుకుంటూ ఈరోజు అర్థశాస్త్ర విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసుకోవడం వెంగళాయిపెటకు చెందిన గూడూరి కైలాసం అర్థశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ ఐ. డైసీ పర్యవేక్షణలో "తెలంగాణలో నీటిపారుదల వ్యవసాయ రంగ అభివృద్ధి" అనే అంశం మీద ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్డీ వైవా పూర్తి చేసుకోని పట్టా పొందటం ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ పురుషోత్తం, డాక్టర్ లక్ష్మి పరిశోధక డాక్టరేట్ పొందిన. కైలాసం కు అభినందనలు తెలిపిన గొల్లపెల్లి మండల పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చౌటపెల్లి తిరుపతి, ఉపాధ్యక్షులు ఎనగందు శంకర్ ,ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మణ్ , కోశాధికారి అంకం లింబాద్రి , గాజేంగ్గి సత్తయ్య, గూడూరి రాజయ్య, చౌటపల్లి రఘునందన్ ,ఆనుమల్ల వెంకటస్వామి , సామల వీరస్వామి, స్నేహితులు అంకం గణేష్, అంకం రాజు, అంకం అరుణ్ కుమార సాయి అబినందించారు.

## కొలనుపాకలో పంచ తంత్రం కథల శిల్పాలు : చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి



**జనగామ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** చిన్ననాట మనం విన్న పంచతంత్రం కథలు ఇప్పుడు శిల్పాలుగా మన ముందు ప్రత్యక్షమైతే ఎలా ఉంటుంది? అవే కథలను పిల్లలు చిన్నప్పుడే స్వయంగా శిల్పాల రూపంలో దర్శించుకుంటే మరెంత ప్రయోజనకరంగా ఉంటుందో కదా! ఒక్కసారి ఊహించండి. గత కొద్ది రోజులుగా కొలనుపాకలో పరిశోధిస్తున్న చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి అటువంటి పంచ తంత్రం కథల శిల్పాలను యాదాద్రి భువనగిరి జిల్లా , ఆలేరు మండలంలోని కొలనుపాక సోమేశ్వరాలయం ముందున్న మ్యూజియం ఎడమ వైపు ప్రాంగణం ప్రహరీ గోడలో గుర్తించారు. పంచతంత్రం కథలను విష్ణుశర్మ అనే పండితుడు సంస్కృత భాషలో పిల్లల కోసం రాశాడు . ఇందులో నలుగురు రాజకుమారులకు పక్షులను జంతువులను పాత్రలుగా తీసుకొని అనేక కథలు చెప్పాడు. కథలన్నీ పిల్లల్లో ఆనందానుభూతిని కలిగిస్తాయి.ధర్మం,నీతి,స్నేహం, త్యాగం,పరోపకారం వంటి విలువలను పిల్లల్లో పెంపొందిస్తాయి. అంతిమంగా జీవన విధానం ఎలా ఉండాలో తెలియజేస్తాయి.

కొలనుపాక ఆలయం 9 లేదా 10 వ శతాబ్దంలో రాష్ట్ర కూటుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తోంది .అనంతర కాలంలో ఈ దేవాలయం ధ్వంసం కాగా ఆ ఆలయ శిధిలాలను ఉపయోగించి తిరిగి పునః నిర్మాణం చేశారు. సాధారణ రాళ్ళల్లో కలిపి శిల్పాల వరుసను ఒక వరుసలో నిలిపారు.అందులో 3 పంచ తంత్రం కథల శిల్పాలు ఉన్నాయి.

1) మిత్ర ద్రోహి ఐన మొసలిని, మోసాన్ని మోసంతోటే జయించాలని చెప్పే "కోతి మొసలి కథ "శిల్పం

– ఈ శిల్పంలో కోతి తోక పైకెత్తి, మొసలిపై కూర్చొని ఉంది.

2) ఎంతటి అపాయాన్నైన ఉపాయంతో జయించాలని చెప్పే "సింహం కుందేలు" కథ తెలియజేసే శిల్పం, ఈ శిల్పంలో గర్జిస్తున్న సింహం, ప్రశాంతంగ కూర్చున్న కుందేలు వాటి మధ్య కొంత ఎత్తైన పాడు బడ్డ బావి ఉన్నాయి. 3) తొందరపడి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తెలిపే రెండు బాతులు ఒక తాబేలు కథా శిల్పం.– ఈ శిల్పంలో రెండు హంసలు కర్ర పుల్ల సహాయంతో తాబేలును ఆకాశ మార్గంలో తీసుకొని వెళుతున్నాయి. ఈ శిల్పాలన్నింటిని అర ఫీట్ ఎత్తు కలిగిన ప్యానెల్ లోపల చెక్కడం,మరియు గోడకు ఐదు అడుగుల ఎత్తులో వుండటంతో పిల్లలకు కనిపించకుండా ఉన్నాయి. కింద ప్రదర్శనకు నిలబెట్టిన శిల్పాల పై భాగంలో ఉండటం వల్ల పెద్దవాళ్ళు కూడా గుర్తించలేక పోతున్నారు. ఈ శిల్పాల వరుసలో లజ్జ గౌరీ, 24 వ తీర్థంకరుడైన వర్ధమాన మహా వీరుడు,ఏనుగును మింగుతున్న బాతు, గీత కార్మికుడిని గుర్తుకి తెచ్చే శిల్పం వంటి ఆసక్తి కరమైన శిల్పాలు ఉన్నాయి. గతంలో పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి వేములవాడ భీమేశ్వరాలయం అడుగు భాగంలో గుర్తించగా , ఇప్పుడు కొలనుపాక సోమేశ్వర ఆలయంలో గుర్తించారు. ఈ రెండు పూర్వం జైన దేవాలయాలే. ప్రస్తుతం ఇవి శివాలయాలుగా మార్పు చెందాయి. ఈ దేవాలయాలలో ఉన్న పంచతంత్రం కథల శిల్పాలను పురావస్తు శాఖ ప్రాచుర్యంలోకి తీసుకొని వస్తే, పర్యాటకులతో పాటు పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగి చారిత్రక ప్రాంతాలు పునర్ వైభవాన్ని పొందుతాయి.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో 21 బుధవారం జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయండి



**జగిత్యాల ఆగష్టు 20 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మన దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ/ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును నిరసిస్తూ ఈ నెల 21 బుధవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో దేశావ్యాప్తంగా తలపెట్టిన భారత్ బంద్ కార్యక్రమానికి పట్టణంలోని వ్యాపార, విద్యాసంస్థలు, దుకాణదారులు పెట్రోల్ బంకులు తదితర వ్యాపారులు ఈ బంద్కు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో జెఏసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం, జగిత్యాల జిల్లాలోని నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలి. మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందల లావణ్య-జలపతి



**గొల్లపల్లి ఆగస్ట్ 20 ( ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం రైతులందరికి వెంటనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలి. పట్టాదారు పాస్ బుక్ ప్రామాణికంగా రైతు రుణమాఫీ చేయాలి. రేష్ కార్డులో ఆధార్ కార్డులో పేరు తప్పు ఉన్నది అని, భర్త తీసున్న అప్పును భార్య పేరు మీదికి బ్యాంకు వారు తీసుకున్న రుణాన్ని బదిలీ చేయడం ఇప్పుడు వారి పేరును పట్టా దారు పాసుబుక్ లేదని ఇలా కారణాలు చూపెట్టి రైతులకు రుణమాఫీ చేయక పోవడం చాలా బాధాకరం. ఇప్పుడు దరఖాస్తుల పేరిట కాలయాపన చేయడం తగదు. ఇప్పటికే రైతు భరోసా రాక రైతులు అనేక ఇబ్బందులతో ఉన్నారు. రైతులు రుణమాఫీ పైనా అనేక ఆశలు పెట్టుకున్నారు. కావున వెంటనే రైతులందరికి రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని. రుణమాఫీ కానీ రైతులతో కలిసి మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందల లావణ్య-జలపతి మండల వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచి అనంత రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## గుండె పోటు తో మాజీ సర్పంచ్ మృతి గోపులాపూర్ ఊరికే ఉత్తముడు "కొమ్ముసేని నారాయణ"అవినీతి రహిత రాజకీయ నేత
### ప్రజా ఉద్యమంలోనూ నారాయణ సేవలు మరువలేనివి







**బుగ్గారం ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ మాజీ సర్పంచ్ కొమ్మునేని నారాయణ (56) మంగళ వారం ఉదయత్ పూర్వం 2-00 గంటలకు గుండె పోటు తో మృతి చెందారు. ఆయన మాజీ సర్పంచ్ గా గతంలో ఐదేండ్లు గ్రామానికి సేవలు చేశారు. తాజాగా ఆయన భార్య సుశీల కూడా సర్పంచ్ గా ఐదేండ్లు గ్రామానికి సేవలు చేసి ప్రజల మెప్పు పొందారు. అంతకు పూర్వం వన సంరక్షణ సమితి చైర్మన్ గా కూడా కొమ్మునేని నారాయణ సేవలు అందించారు. ప్రజా ఉద్యమ కారునిగా కూడా నారాయణ సేవలు మరువలేమని గ్రామస్తులు, వివిధ ప్రాంతాల ఉద్యమ కారులు ఆయన సేవలను, త్యాగాలను జ్ఞాపకం చేసుకుంటున్నారు. ప్రజా ఉద్యమంలో అనేక సమస్యలు, ఇబ్బందులు, శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా కూడా ఆయన చాలా నష్టాలను – కష్టాలను అనుభవించారు. రైతు కుటుంబంలో జన్మించి భూమినే నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ బ్రతికిన నారాయణ కుటుంబం నలుగురి నోళ్ళలో నేడు మెదలక తప్పడం లేదు. "మా ఊరికే ఉత్తముడు" ఈ కొమ్ము నేని నారాయణ అంటూ శవ యాత్రలో గోపులాపూరు వాస్తవ్యులు ఆయన గురించి కొనియాడారు. "అవినీతి రహిత రాజకీయ నేత" గా కొమ్మునేని నారాయణ పేరుగాంచాడు. మంగళ వారం ఉదయం గోపులాపూర్ లో జరిగిన ఆయన అంత్య క్రియల్లో వివిధ శాఖల అధికారులు, తాజా – మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో శవ యాత్ర లో పాల్గొని కన్నీరు కార్చారు. నారాయణ సేవలు, ఆయన మంచి తనం గురించి ఒకరికొకరు వివరించుకున్నారు. నారాయణ పంచుకున్న గత జ్ఞాపకాలను అన్నింటినీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, గ్రామస్తులు నెమరు వేసుకున్నారు. కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులతో సమన్వయం ఏర్పరచుకొని గ్రామానికి మరువ లేని సేవలు అందించిన నారాయణ మృతి పట్ల అందరూ విచారం వ్యక్తం చేశారు. ఇన్ని ఏండ్లుగా ప్రజా ప్రతినిధులుగా, నాయకునిగా కొనసాగి నిస్వార్థం తో ప్రజలకు సేవలు అందించి, అవినీతి ఎరుగని ఆ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలుగా సహకరించాలని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ప్రముఖులు, విద్యావంతులు, గ్రామస్తులు ముచ్చటించుకున్నారు. కాగా... మృతుడు కొమ్మునేని నారాయణ కు భార్య సుశీల, ఇద్దరు కుమారులు – కోడండ్లు, ఇద్దరు కూతుర్లు – అల్లుండ్లు ఉన్నారు. వారంతా కూడా వారి – వారి పనుల్లో లీనమవుతూనే... జ్ఞానవంతులుగా నారాయణ సేవల్లో కూడా పాలు పంచుకోవడం, ప్రజా సేవకు సహకరించడం హర్షణీయం.

## ప్రముఖ సాహితీవేత్త, ఓ యు ఆర్ట్స్ కాలేజి మాజీ అధ్యక్షులు డాక్టర్ కే. ముత్యం ఇక లేరు



**హైదారాబాద్ ఆగస్ట్ 20 (ప్రజామంటలు):** కవి రచయిత పరిశోధకుడు శాతవాహన విశ్వవిద్యాలయంలో పూర్వ ఆచార్యులు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి హైదరాబాదులో ఆగస్టు 20 తెల్లవారుజామున రెండున్నర గంటలకు మృతి చెందారు. ముత్యంకు మిత్రులు అశ్రు నివాళులు అర్పించారు.ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజి పూర్వ విద్యార్థి సంఘాలు అధ్యక్షులు తుల రాజేందర్, అయాచితం శ్రీధర్ లు తమ సంతాప సందేశంలో, డా కె . ముత్యం చనిపోయారని ఇప్పుడే తెలిసింది.ఆయన మాకు అత్యంత ఆప్త మిత్రుడు పీ.డిఎస్.యు. నిర్మాణానికి ప్రాణాన్ని పణంగా పెట్టి ఎంతో కృషి చేసినాడు ప్రతిష్టాత్మకమైన ఓయు ఆర్ట్స్ కాలెజ్ ప్రెసిడెంటుగా ఎన్నికైనాడని, ఆయన మృతి ఎంతో విచారాన్ని కలిగించిందని అన్నారు.ఉస్మానియా రైటర్స్ సర్కిల్ స్థాపనలో నిర్మాణంలో క్రియాశీలకంగా పనిచేసినాడు.ఉద్యోగం రాకపోయినా రాజీపడకుండా జీవితాంతం నమ్మిన సిద్దాంతానికి కట్టుబడ్డాడు.గొప్ప పరిశోధకుడు శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం మీద అనితరసాధ్యమైన పరిశోధన చేసిండు. ఇంకా ఎన్నో అద్భుతమైన పరిశోధన గ్రంథాలను వెలువరించిండు . ఆయన మరణం నన్ను ఎంతో కలచివేసిందని ఆయనకు జోహార్లు అర్పించారు.

**డా. కె ముత్యం పుస్తకాలు వివరాలు.**

తెలుగు శాఖ, (పూర్వ అధిపతి), శాతవాహన విశ్వవిద్యాలయమం , కరీంనగర్

1. శ్రీకాకుళ ఉద్యమ సాహిత్యం సిద్ధాంత వ్యాసం/ 1993., 2. కవిత్వం- స్టబ్దత.. విమర్శ/ 1995., 3. జాతీయ ఉద్యమయ గరిమెళ్ళ సాహిత్యం విమర్శ/ 1996., 4. సునాముది జీవధార ( రైతుల ప్రతిఘటన-చరిత్ర-కథనం) రైతుల ఆర్థిక శాస్త్రం/ 2003., 5. గరిమెళ్ళ సాహిత్యం- జాతీయ ఉద్యమం. విమర్శ/ 2003., 6. నేను చిందుల ఎల్లమ్మను.. స్వీయ - జీవిత చరిత్ర/ 2006.,7. చిందుల ఎల్లమ్మ యాది., మేదావి వెంకన్నతో కలసి/ స్మారక సంచిక/ 2006, 8. ఉత్తర తెలంగాణ సంస్కృతి చరిత్ర - చరిత్ర సంకలనం/ 2011., 9. బంకుపల్లి మల్లయ్య శాస్త్రి జీవిత దృశ్యం జీవితచరిత్ర/ 2014., 10. తెలంగాణ శాస్త్రాలు. జానపద సాహిత్యం/ సంపాదకత్వం/ 2015., 11. తెలంగాణ భాష- తెలుగు భాష- గిరిజన భాషలు, భాషా శాస్త్రం/ సంపాదకత్వం/ 2016.,12. ప్రవహిస్తున్న జ్ఞాపకం. జీవిత చరిత్ర/ 2017., 13. సుబ్బారావు పాణిగ్రాహి జీవితం జీవిత చరిత్ర/ 2018., 14. ఉత్తర తెలంగాణ పల్లె సంస్కృతి. జానపద సాహిత్యం/ విద్యార్థుల పరిశోధక వ్యాసాలు/ సంపాదకత్వం/ 2018., 15. మట్టి రంగును ఎంచుకున్న కుంచె లక్ష్మీనరసింహారెడ్డితో కలిసి/ జీవిత చరిత్ర / 2018., 16. చిందుల ఎల్లమ్మ జీవిత చరిత్ర/ 2018.,17. గరిమెళ్ళ ఆలభ్య రచనలు/ 2019., 18. తెలంగాణలో అలభ్య శాసనాలు- సాహిత్య గ్రంథాలు.సంపాదకత్వం/2019., 19. బాచనపల్లి స్వయం ప్రకాష్ తో కలసి/ స్థానిక చరిత్ర/ 2019., 20. పుల్లెల శ్యామ సుందరరావు జీవితం. జీవిత చరిత్ర/ 2020,, 21. కష్టాల కొలిమి- త్యాగాల శిఖరం: సర్వదేవభట్ల రామనాథం జీవితం.శివలింగంతో కలసి /జీవిత చరిత్ర/ 2021., 22. పిండిప్రోలు శివలింగంతో కలసి /చరిత్ర/2022., 23. ఈ ముగ్గురూ ఒక్కరే. జీవిత చరిత్ర/ 2022, 24. షిల్ల రాజుల రెడ్డి కవిత్వం- జీవితం. విమర్శ /2022, 25. సోయం గంగులు. చారిత్రక నవల/ 2024...

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com